మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 16.07.2026 | సంపుటి : 01 | సంచిక : 193 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 16.07.2026 | Volume : 01 | Issue : 193 | Pages : 12 | Cost : 2/- |

# పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

## - గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం

**మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు**

**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టిఎంసిల నీటికి యత్నం**

**దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం రేవంత్**





**మహబూబ్‌నగర్,జూలై 15 :**తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచివుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీపెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగుపర్చి ముందుకు తీసుకెళు తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023డిసెంబర్ వరకుగత ప్రభుత్వాలు తీసుకువచ్చిన పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వాల మిగతా2లో...




### 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల

# ఎకానమీ లక్ష్యం

- **ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర**
- **అత్యంత అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం**
- **అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన**

**హైదరాబాద్,జూలై 15 :** రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది మా లక్ష్యం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ఓఆర్ఆర్, విమానాశ్రయం, ఫార్మా కంపెనీలు అనేక సేవలు మిగతా2లో...

## కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తా...

**- సిసి రోడ్ల పనులకు బండి శంకుస్థాపన**



**కరీంనగర్,జూలై 15 :** కరీంనగర్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ మిగతా2లో...

### మేడిగడ్డపై కేంద్రం

# తీరు దారుణం

- ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టుపై మండిపాటు
- పోలవరం విషయంలో ఒకలా..ఇక్కడ మరోలా
- రాష్ట్ర ఇంజనీర్ల నివేదికను బహిర్గతం చేయాలి
- సిసిఐని తెరిపించాలని కేంద్ర మంత్రికి వినతి
- ఢిల్లీలో మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**న్యూఢిల్లీ,జూలై 15 :** గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే.. ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కేంద్రం తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్డీఎస్ఏ కాదు.. ఎన్డీఏ అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగబట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు మిగతా2లో...

## 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి

**- బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు వెల్లడి**



**హైదరాబాద్,జూలై 15 :** వరంగల్ ఎయిర్‌పోర్టును 2028 నాటికి పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచం దర్‌రావు తెలిపారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందోన్నారు. అయితే ఆ క్రెడిట్ తీసుకునేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని మిగతా2లో...

## కెసిఆర్‌ది ఫామ్‌హౌజ్ పాలన

**- కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పొంగులేటి**



**హైదరాబాద్,జూలై 15 :** దిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. కేసీఆర్ పదేళ్ల పాలనను 'ఫాంహౌస్ పాలన'గా ఆయన అభివర్ణిం చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వినియోగించు కోకుండా ఫాంహౌస్‌కే ఆయన మిగతా2లో...




### త్వరలో నామినేటెడ్

# పోస్టుల భర్తీ

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటన**

**హైదరాబాద్,జూలై 15 :** ఈనెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్స్ ÷నైల్ అని స్పష్టం చేశారు. మిగతా2లో...

## తెలంగాణలో సర్ నమోదు పక్రియ

**గడువును అగస్ట్ 3 వరకు పొడిగించిన ఎన్నికల సంఘం**



**హైదరాబాద్,జూలై 15 :** తెలంగాణలో సర్ నమోదు పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగిం చింది. సెప్టెంబర్ 9 వరకు మిగతా2లో...

## చల్లని కబురు చెప్పిన వాతావరణ శాఖ



# పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

పాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది.. వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి.. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.. కాలుష్య నియంత్రలోఈవీవెహికిల్స్అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యూనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు..ఇందులో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటంమహిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను..

దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్ గా విభజించిపాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. తెలంగాణ పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యం.. పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డ అన్నట్లు గా నేను పాలమూరుబిడ్డను. ఆదర్శవంతంగా జిల్లా గా మహబూబ్నగర్ ను తీర్చిదిద్దుతున్నాం.. ఒకప్పుడుకరువు జిల్లాగా ఉండే మహబూబ్నగర్ ఇప్పుడు ఇతరజిల్లాలనుదత్తత తీసుకునే స్థాయికి ఎదిగాం.. విద్య లో భాగంగా ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు,ఏటీసీసెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూల్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం.. బ్లూ కాలర్ జాబ్ ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక్ లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలుజరుగుతున్నాయి.. డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీ కేటాయింపుల పై చర్చలుజరుపుతున్నాం.. పరిశ్రమలకు అనుకూల వాతావరణంసృష్టించి జిల్లా లో ఉపాధి అవకాశాలుకల్పిస్తాం.. పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు అమర రాజా కు భూములు ఇచ్చారు.. అత్యధిక ఉద్యోగాలు వాళ్లకుఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ మినిస్టర్ గా గల్లాజయ్ దేవ్ తల్లి గల్లా అరుణ కొడంగల్ లో చాలా రోడ్లు మంజూరు చేశారు.. నేను రెండో సారి గెలవడానికి నాకు అవి ఉపయోగపడ్డాయని రేవంత్ అన్నారు.

# 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్నాయి. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారబోతున్నాం. పరిశ్రమలు, టూరిజం, క్రీడా నైపుణ్యం, వైద్య రంగాల్లో పాలసీలు తెచ్చాం. హైదరాబాద్‌లోని 3వేల ఆర్టీసీ బస్సులు, 2లక్షల ఆటోలను ఈవీలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నాం. గొప్ప నగరంగా మారాలనే మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం. ఫార్మా పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తీసుకెళ్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు. పన్నెండేళ్ల వ్యవధిలో అమెజాన్ విస్తరణకు రూ.60వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా ఆ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పరస్పర అంగీకారం కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.125 కోట్ల విలువ చేసే ప్రోత్సాహకాలు, రాయితీలు అమెజాన్‌కు అందించింది. తొలి విడతలో భాగంగా.. 24 నెలల్లో నిర్మాణ సంబంధిత పనులు పూర్తవుతాయి. అనంతరం రాబోయే 10 ఏళ్లలో మిగతా పనులు పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, డిజిటల్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ డిజిటల్ సేవలు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు అవసరమైన డిజిటల్ మౌలిక వసతులు మరింత బలోపేతం కావడంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతా మని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది. 12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో అన్నారు. గత రెండేళ్లలో కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు దిల్లీలోనే ఉన్న సీఎం.. ఎన్డీఎస్ఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎస్ఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశామని అన్నారు. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ఎ÷-లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు.సీసీఐ సాధన సమితి చేస్తున్న పోరాటం అభినందనీయం. మేం కూడా దీన్ని మళ్లీ నడపాలని కోరికతోనే ఉన్నామని కేంద్రమంత్రి అన్నారని కేటీఆర్ వెల్లడించారు. దాదాపు 230 ఎకరాలు అక్కడ ల్యాండ్ ఉన్నది. ఒక 770 ఎకరాలు ప్రైవేట్ పట్టా ల్యాండ్ కంపెనీకి ఉంది. అట్లాగే 1500పై చిలుకు ఎకరాలు లీజ్ ల్యాండ్ ఉంది. మరి 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో కొత్త ఫ్యాక్టరీతో పెడితే బాగుంటదన్నారు. ఏమైంది ఎందుకు తెరవలేకపోతున్నరని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం కొంత స్పందించడం లేదు.. సంవత్సర కాలంగా మేం ప్రయత్నం చేస్తున్నం. కానీ రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ లీజ్ పొడిగించాలి. వాళ్లు ముందుకు రావడం లేదు. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏం సబ్సిడీ ఇస్తదా.. ఏమన్నా పెట్టుబడి పెడ్తతా..? జీఎస్టీ మినహాయింపు ఇస్తదా? చెప్పమంటే చెప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది నుంచి పెద్దగా స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారని కేటీఆర్ వివరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రికి సీసీఐ సాధన సమితి తరపున ధన్యవాదాలుతెలియజేస్తూ.. మేం అధికారంలో ఉన్నప్పుడు సిర్పూర్ పేపర్ మిల్లు తెరిపించాం. అదే ఆదిలాబాద్‌జిల్లాలో మళ్లీ వెంబడ పడి తిరిగి తెరిపించి ఇవాళ వేలాది మందికిఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినం. సీసీఐని పునరుద్దరిస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారు. సీసీఐని పునరుద్దరిస్తే వేలాదిమందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

# బోనాల జాతరలో హస్తకళా మేళా

## - 16 నుంచి హైదరాబాద్ హెచ్‌ఎండిఎ గ్రౌండ్‌లో ప్రదర్శన




**హైదరాబాద్,జూలై 15 :**ఆషాఢమాస బోనాల మహోత్సవాల సందర్భంగా ఈనెల 16 నుంచి హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన అమ్మకాల మేళా నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ , కమిషనర్ బాల మాయాదేవి తెలిపారు. బోనాల పండుగకు అవసరమైన అన్ని రకాల చేతివృత్తుల ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ,వాకిటి శ్రీహరి , బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హెచ్. హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.గత ఏడాది 30 స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 60 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేతివృత్తులు కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేదరి, చేనేత , పూసల తదితర సంప్రదాయ కులవృత్తులకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించే అవకాశాన్ని ఈ మేళా కల్పిస్తుందని ఆమె వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఈ మేళాను సందర్శించి సంప్రదాయ చేతివృత్తులను ఆదరించి మేళాను విజయవంతం చేయాలని కోరారు.

# కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. నగరంలోని 47వ డివిజన్‌లో యూడీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 62వ డివిజన్ మంకమ్మతోటలో రూ. 98లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు మేయర్ శ్రీనివాస్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధే లక్ష్యంగా భాజపా పని చేస్తోందన్నారు. కరీంనగర్ నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని.. మరిన్ని నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

# తెలంగాణలో సర్ నమోదు పక్రియ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది. ఈనెల 24 వరకు ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఆగస్టు 3వ తేదీవరకు పొడిగించింది. అనేక జిల్లాలో సర్‌పై అవగాహన లేక మందకోడిగా కొనసాగుతుండగా గడువు సమీపిస్తుండడంతో అనేక రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతి పత్రాలు అందించాయి దీంతో స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ గడువు పొడిగింపును ప్రకటించింది. అర్హత తేదీగా అక్టోబర్ 1వ తేదీ నాటికి ఓటర్ల వివరాల సవరణను పరిగణనలోకి తీసుకుంటూ నూతన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నూతన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు ఇప్పటికే జూన్ 25 నుంచి ప్రారంభించిన ఇంటింటి సర్వే పక్రియ ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పనులను సైతం అధికారులు ఆగస్టు 3 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితా అధికారికంగా విడుదల కానుంది. ముసాయిదా జాబితా విడుదలైన అనంతరం, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు , తప్పుల మార్పులు-చేర్పులకు సంబంధించిన అభ్యంతరాల స్వీకరణకు ఎన్నికల సంఘం నెల రోజుల పాటు గడువునిచ్చింది. ప్రజలు ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు తమ దరఖాస్తులను సమర్పించే అవకాశం కల్పించారు. ప్రజల నుంచి వచ్చే ఈ అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించిన నోటీసుల జారీ, వాటి పూర్తి స్థాయి పరిష్కార పక్రియను అధికారులు ఆగస్టు 10 నుంచి అక్టోబర్ 8 వరకు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ పక్రియ అంతా ముగిసిన తర్వాత అన్ని సవరణలతో కూడిన తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా ప్రకటించనున్నారు.

# త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానిక గా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికి గాంధీభవన్‌కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పని తీరు బాగుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. 2011లో రైట్స్ కంపెనీ దేశంలో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సాధ్యాసాధ్యాలపై చేసిన అధ్యయనంలో వరంగల్, కడప పేర్లు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం వచ్చాక ఉడాన్ స్కీంతో ఎయిర్ పోర్టుల పెంపునకు శ్రీకారం చుట్టింది. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులకు ఆమోదం తెలిపింది. అందులో వరంగల్ కూడా ఉంది. భూసేకరణ పూర్తికాకపోవడం వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణం ఇంత ఆలస్యమైంది. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు వస్తోందంటే దానికి కారణం మోదీ. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు రాబోతోందని రామచందర్‌రావు చెప్పారు.

# కెసిఆర్‌ది ఫామ్‌హౌజ్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పరిమితమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి పలు రంగాల్లో వైఫల్యాలకు కారణమయ్యారని పొంగులేటి ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి పాలన అందిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే నాయకత్వంతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని పొంగులేటి పేర్కొన్నారు.

# చల్లని కబురు చెప్పిన వాతావరణ శాఖ

**హైదరాబాద్ ,జూలై 15 :** బలహీనపడిన నైరుతి రుతుపవనాలు మళ్లీ పుంజు కోనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో మార్పుల వల్ల సముద్రపు గాలులు బలంగా వీస్తూ దట్టమైన మేఘాలు అలుముకోనున్నాయని పేర్కొంది. రెండు, మూడు రోజుల్లో ఇది అల్పపీడనంగా మారి ఒడిశా, బెంగాల్ తీరాల వైపు పయనించి, తూర్పు భారతదేశంలో వర్షాలు కురిపించనుందని వెల్లడించింది. జులై 19 వరకు తెలంగాణలోని ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని, గురువారం జోరందుకుంటాయని అంచనా వేసింది.

# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

**● కేంద్రంతో నిరంతర సంప్రదింపులు ● ఉమ్మడి జిల్లాకు గోదావరి జలాల తరలింపు ● ప్రధాన అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో తుమ్మల చర్చ**



**హైదరాబాద్,జూలై 15** అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వీలైనంత త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీతారామ ఎత్తిపోతల పథకంతోపాటు సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. రేపు మంత్రి ఉత్తమ్ ప్రాజెక్ట్ సందర్శన వెళ్తున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్అండ్‌సీసీ) అనుసరిస్తున్న ప్రామాణిక కార్యా చరణ విధానం (ఎస్‌వోపీ)కు సంబంధించిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉండటం తో మార్చి 2023 నుంచి ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన సంగతిని గుర్తుచేశారు. ఈ న్యాయ పరమైన చిక్కులు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా, పర్యావరణ అనుమతులు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ కృషి చేస్తోందని వివరించారు.

# పట్టు చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్‌కు ఘనంగా సన్మానం..

● అభినందనలు తెలిపిన బీజేపీ నాయకులు



**ఆర్మూర్ టౌన్, జూలై 15 (మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలో ఇటీవల జరిగిన పట్టు చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన షికారి శ్రీనివాస్‌ను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షుడు మందుల బాలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంచెట్టి గంగాధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు పోల్కం వేణు తదితరులు షికారి శ్రీనివాస్‌కు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొచ్కర్ పాన్ శ్రీనివాస్, బొట్టు రాజు, దోండి ఈశ్వర్, శ్రావణ్, అరుణ్, పోచంపాడ్ శ్రీనివాస్‌తో పాటు బీజేపీ నాయకులు జెస్సు అనిల్, యుగంధర్, వివేకానంద్, చెన్నారెడ్డి, కలిగోట ప్రశాంత్, చిట్టి బాజన్న, గోపి, అనేక్, నారాయణ, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 జులై 2026**
వేములవాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన కూరగాయల అనిత అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 3,00,000 రూపాయల విలువ గల ౹ాజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# తైక్వాండో ఛాంపియన్ భూక్య సాక్కుబాయికి జిల్లా కలెక్టర్ సన్మానం

- భవిష్యత్తులో మరిన్ని పోటిల్లో విజయం సాధించాలి
- తెలంగాణ రాష్టానికి మరిన్ని పథకాలు తీసుకురావాలి
- కాంస్య పథక విజేత గిరిజన బిడ్డను అభినందించిన..!
- జిల్లా కలెక్టర్ గారిమా అగ్రవాల్



**వీర్నపల్లి జూలై 15 ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం,జవహర్ లాల్ నాయక్ తండా గ్రామంలోని బంగిరెడ్డి తండాకు చెందిన భూక్య సక్కుబాయి తండ్రి దవుడా మహారాష్ట్ర రాష్ట్రంలోని పుణే నగరంలో శ్రీ శివ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్, మహాలుంగే లో 2026 జూలై 10, 11 తేదీలలో నిర్వహించిన 5వ ఇండియా తైక్వాండో ఓపెన్ పారా జాతీయ ఛాంపియన్‌షిప్ 2026--27 లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి పారా పూంస్రే72 స్పోర్ట్స్ క్లాస్ విభాగంలో కాంస్య పతకం సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సక్కుబాయి విజయాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించి తెలంగాణతో పాటు భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించాలని జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ అభినందించారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్ ఉన్నారు.

# ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు సరికావు



**ప్రజావాణి శాయంపేట** యాదాద్రి ఆలయ ట్రస్ట్ మెంబర్, మాజీ కార్పొరేటర్ పోచనబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి చేసిన అనుచితవ్యాఖ్యలు తగవని శాయంపేట మండలం మైలారం గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు బత్తిని చిన్న తిరుపతి యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈశ్వరమ్మ వయసును గౌరవించకుండా అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, బీసీ మహిళను కించపరుస్తూ మాట్లాడిన శివ చరణ్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల యాదవ సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# మేము సైతం మానవత్వానికి నిదర్శనం

● వీర్నపల్లి మండల ఉపసర్పంచ్లు



**వీర్నపల్లి జూలై 15 ప్రజావాణి:** వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి మూతయ్య అనారోగ్యంతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చిందాని. వారి కుటుంబానికి అండగా నిలవాలనే మంచి సంకల్పంతో వీర్నపల్లి ఉప సర్పంచ్‌లు తమ వంతు సహాయంగా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారుకష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉండి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు ఈ భావంతోనే ఉప సర్పంచ్‌లు ముందుకు వచ్చి, గుమ్మడి మూతయ్య కుటుంబానికి 50కేజీ ల బియ్యాన్ని వంట సామాగ్రిని అందజేశారు . ఈ సేవా కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబానికి కొంతైనా ఊరటనిచ్చే ప్రయత్నం అవుతుందని అన్నారు ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ఉప సర్పంచ్ లు న్యాత మోహన్, అజ్మీరా రాంరెడ్డి,బానోత్ దేవేందర్, భూక్యా రమేష్, మడుపు తిరుపతి రెడ్డి, జక్కుల నరేష్, గుగులోత్ హరిదస్ గ్రామస్తులు మహిపాల్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రీ సర్వేకు శ్రీకారం

● పినపాక పట్టినగర్ లో భూమి హక్కుల పరిరక్షణకు ప్రతిష్టాత్మక సర్వే ప్రారంభం తహసీల్దార్,... ప్రసాద్





**బూర్గంపాడు (ప్రజావాణి ప్రతినిధి )జూలై 15,.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి అమలులో భాగంగా భూమి రికార్డులను పారదర్శకంగా రూపొందించి బుయజమానుల హక్కులను పరిరక్షించే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టి నగర్ గ్రామంలో రి సర్వే కార్యక్రమాన్ని తాసిల్దార్ ప్రసాద్ ప్రారంభించారు. తాసిల్దారు ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ అధికారులు మరియు సర్వే బృందం గ్రామంలో సరిహద్దులను గుర్తిస్తూ సర్వే చేపడుతున్నారు. భూములకు సంబంధించిన రికార్డులోని లోపాలను సరిదిద్దడం హద్దులను, ఖరారు చేయడం,. భూ యజమానులకు శాశ్వత హక్కులు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పినపాక పట్టినగర్ సర్పంచ్ బానోత్ పద్మ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్వే సమయంలో సంబంధిత భూ పత్రాలతో అధికారుల వద్దకు వచ్చి పూర్తి సహకారం అందించాలన్నారు. గ్రామంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఉప సర్పంచ్ తోటమల్ల వెంకటరమణ మాట్లాడుతూ పినపాక పట్టి నగర్ గ్రామపంచాయతీ ప్రజలు క్రమశిక్షణ మరియు నిబద్ధతతో రెవెన్యూ అధికారులకు సహకరించాలన్నారు. ఎవరికి ఏ విధమైన సమస్య ఉన్న వారి దృష్టికి తీసుకురావాలన్నారు. రెవెన్యూ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అధికారులు మాట్లాడుతూ సర్వే పూర్తయిన అనంతరం భూమి రికార్డులు మరింత పారదర్శకంగా మారడంతో పాటు భవిష్యత్తులో భూవివాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు. గ్రామ ప్రజలు సర్వే బృందానికి సహకరించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోతు పద్మ , ఉప సర్పంచ్ తోటమల్ల వెంకటరమణ , స్థానిక గ్రామ ప్రజలు,గ్రామపంచాయతీ జిపిఓ కాక.శ్రీను సర్వే అధికార బృందం పాల్గొన్నారు

# మన సొమ్ములు మన లెక్కలు యాప్ పై శిక్షణ కార్యక్రమము మున్సిపాలిటీ ఆఫీసులో జరిగింది..

- స్వయం సంఘాల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉండాలి..
- సంక్షేమ పథకాలు అమల్లో డిజిటల్ విధానం అవసరము ...
- ప్రాజెక్టు డైరెక్టర్ బి. శైలజా





**పలాస ప్రజావాణి ప్రతినిధి** మన డబ్బు -- మన లెక్కలు యాప్ పై శిక్షణ కార్యక్రమము పలాస మున్సిపాలిటీ ఆఫీసులో జరిగింది... ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి. శైలజా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శైలజా మాట్లాడుతూ,స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా నమోదు చేయడంలో "మన డబ్బులు -- మన లెక్కలు"యాప్ ఎంతో కీలకమని అన్నారు.ప్రతి రిసోర్స్ పర్సన్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించి,ఆర్థిక వివరాలను సకాలంలో నమోదు చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు డిజిటల్ విధానాల వినియోగం అవసరమని పేర్కొన్నారు.యాప్ ద్వారా ఆర్థిక నిర్వహణ మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో పట్టణ సాంకేతిక నిపుణుడు రాము, జీవనోపాధి సాంకేతిక నిపుణుడు కిశోర్,బ్యాంకు అనుసంధాన సాంకేతిక నిపుణురాలు శారధావాణి,జిల్లా ప్రాజెక్టు నిర్వహణ విభాగం డేటా నిర్వహణ అధికారి జ్ఞానేశ్వరరావు, నగర మిషన్ మేనేజర్ పి.మోహన్ రావు, డేటా నిర్వహణ అధికారి విజయ్ కుమార్ పాల్గొని యాప్ వినియోగ విధానం,డేటా నమోదు,ఆర్థిక లావాదేవీల నమోదు,నివేదికల తయారీ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ అందించారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో యాప్ అమలు పురోగతి, ఎదురవుతున్న సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై అధికారులు చర్చించారు. సంఘ స్థాయి సమాఖ్యల రిసోర్స్ పర్సన్‌లు, పట్టణ స్థాయి సమాఖ్యల రిసోర్స్ పర్సన్‌లు యాప్‌లో వివరాలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.

# ఉద్యానవనం వంటి ఉద్దానము లో విధ్వంసకర అభివృద్ధి వద్దు...

- అబివృద్ధి పేరుతో ప్రజలు ఆస్తులను కాజేస్తారా?
- విప్లవ,వామపక్ష నేతలు











**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో పలాస ఉద్దానములో విధ్వంసకర అభివృద్ధి మాకొద్దని ఎయిర్పోర్ట్ పేరుతో ప్రజల ఆస్తులను ప్రకృతి సంపదను కొల్లగొట్టడమే మీరు చేసిన అభివృద్ధా? అని కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరాపు.రామ్మోహన్నాయుడుని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర.వెంకటరమణ, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల. మాధవరావు, సిపిఐ లిబరేషన్ నాయకులు మద్దిలి రామారావు ప్రశ్నించారు. ఉద్దానాన్ని విధ్వంసం చేసే కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదన రద్దు చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ జూలై 15వ తేదీన చలో ఆర్ డి ఓ కార్యక్రమంకు వెళ్లకుండా పోలీసులు గ్రామాలలో ఆంక్షలు విధించారు. ముందు రోజు రాత్రి 11 గంటల నుండే వామపక్ష నాయకులు డి గోవిందరావు, చాపర వెంకటరమణ, వంకల మాధవరావు, యన్ గణపతి,మద్దిలి రామారావు,పి కుసుమ,ఇళ్ల వద్ద హౌస్ అరెస్టులు చేసేందుకు పోలీసులును కాపలా పెట్టారు.రైతులను రాకుండా అడ్డుకున్నారు. దీనిని నిరసిస్తూ బిడిమి,రాంపురం, బేతాళపురం, గంగువాడ ఒంకులూరు 18 గ్రామాలలో గ్రామాలలో నిరసన ప్రదర్శనలు చేశారు. అనంతరం గ్రామాల నుండి ప్రతినిధులు ఆర్డీవో ఆఫీస్ కు చేరుకున్నారు.ఆర్ డి ఓ కార్యాలయం కు కూడా రానివ్వకుండా అడ్డుకుంటే నిరసన కారులు అడ్డుకున్న ప్రాంతానికి ప్రదర్శనగా బయలుదేరారు. ఈ నేపథ్యంలో పోలీసులుకు వామపక్ష నాయకులకు మధ్య తోపులాట జరిగింది. ఒక సందర్భంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఒకవైపు ఆందోళనకారులు మరొకవైపు తోపులాట జరిగింది.నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3సార్లు ఎంపీగా, ఒకసారి కేంద్రమంత్రిగా ఉన్న మీరు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటి? అని ప్రశ్నించారు. సుదీర్ఘ సముద్ర ప్రాంతంలో ఒక్క ఫిషింగ్ హార్బర్ మీరు నిర్మించారా? ఎన్నికల్లో జీడికి గిట్టుబాటు ధర కల్పిస్తామని చేసిన వాగ్దానాన్ని అమలు చేశారా? వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ కు 200 కోట్లు కేటాయిస్తే రిజర్వాయర్ ద్వారా రెండు పంటలకు నీరు ఇవ్వవచ్చు. ఒక్క పైసాఅయినా తెచ్చారా? 100 కోట్లు కేటాయిస్తే వంశధార – నాగావళి అనుసంధానం చెయ్యొచ్చు. మీరు ఎందుకు నిధులు కేటాయించలేదు? ఆఫ్ షోర్ రిజర్వాయర్ కు 20 సంవత్సరాల కాలంలో 19 కిలోమీటర్లు కాలువ గట్టు తవ్వలేకపోయారు.ఎందుకు నిధులు కేటాయించలేదు? 2019లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కోడి రామ్మూర్తి స్టేడియం పగలగొట్టి 10 కోట్లు కూడా ఎందుకు కేటాయించలేకపోయారు? పాత్రుని వలస మల్టీపర్పస్ స్టేడియం కోసం 33 ఎకరాలు 2014లో సేకరించి నేటికీ నిధులు ఎందుకు కేటాయించలేదు,పనులు ఎందుకు ప్రారంభించలేదు? అని ప్రశ్నించారు. వంశధార బ్యారేజ్ శిధిలావస్తకు చేరుకుందని ఆధునీకరణ కోసం 1500 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపినప్పటికీ ఒక్క సిల్లి గవ్వ కూడా కేటాయించుకోలేకపోయిన మీరు, జిల్లా అభివృద్ధి కోసం మాట్లాడే నైతిక హక్కు లేదని ఎద్దేవా చేశారు. భూములు ఇస్తే అభివృద్ధి జరుగుతుందని అబద్ధపు ప్రచారాలు చేసి మీ పక్కనే ఉన్న కాకరాపల్లిలో ముగ్గురు మనుషలను బలితీసుకొని, 2020 ఎకరాలు బలవంతంగా తీసుకొని ఎన్ని ఫ్యాక్టరీలు నిర్మించారు? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు? అని ప్రశ్నించారు.ఆ ఫ్యాక్టరీలన్నీ ఆకాశంలో కట్టారా? అని ఎద్దేవా చేశారు.ప్రకృతి వైపరీత్యాలు నుండి జిల్లాను కాపాడడంలోనూ, జిల్లాలో ఏకకాలంలో నాలుగు పంటలు పండే ఉద్దాన ప్రాంత భూమిని అక్కడ ఉండే ఉద్యానవనాల వల్ల వేలాది మంది రైతులు, కార్మికులు తరతరాలుగా జీవనం పొందుతున్నారని అన్నారు. ఉద్దానంలో విధ్వంసం సృష్టించడమే మీరు చేసిన అభివృద్ధా?అని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే ప్రజల భూములు గుంజుకోవడం కాదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చివర భూముల వరకు నీరిస్తే ప్రజల ఆదాయం పెరుగుతుందని తద్వారా ప్రజలు కొనుగోలు శక్తి పెరిగి వ్యవసాయ ఆధార పరిశ్రమలు వస్తాయని తద్వారా ప్రజలకు ఉపాధి దొరుకుతుందని జిల్లా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కార్గో ఎయిర్పోర్ట్ ప్రాంతంలో భూములు జోలికొస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్గో వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు,కార్యదర్శి జోగి అప్పారావు, వామపక్ష నాయకులు పి నాగేశ్వరరావు, సి హెచ్ రవి, బి కుర్మారావు,,పోరాట కమిటీ సభ్యులు బత్తిని లక్షణరావు,గుంటు లోకనాథం, లండ రామస్వామి, పొట్టి ధర్మారావు, యన్ పరుశురాము,జోగి శ్రీదేవి, యల్ సంధ్య, గుంటు రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి సీఐ సుధాకర్ రెడ్డి

**ప్రజావాణి శాయంపేట** మండలంలోని కొప్పుల గ్రామ సర్పంచ్ మామిడి అశోక్ ఉప సర్పంచ్ అలవాల భాస్కర్, గ్రామ పాలకవర్గం సభ్యుల, గ్రామ పెద్దల సహకారంతో 25 వేల విలువైన సోలార్ 4 సిసి కెమెరాల కోసం సీఐ సుధాకర్ రెడ్డి , ఎస్సై పరమేష్ సమక్షంలో సీసీ కెమెరాలు డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు ప్రతి గ్రామ పెద్దలు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో భాగస్వాములు అవుతూ అన్ని గ్రామాల నుండి ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ పరమేష్ కోరారు



# ప్రభుత్వ ఉద్యోగులు ఎస్‌బీఐ ఎస్జిఎస్పి శాలరీ ప్యాకేజ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక భద్రత, మెరుగైన బ్యాంకింగ్ సేవలు, కుటుంబ సభ్యులకు అదనపు ప్రయోజనాలు కల్పించే లక్ష్యంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌బీఐ రూపొందించిన ఎస్.జి.ఎస్.పి. శాలరీ ప్యాకేజ్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌బీఐ అధికారులు ప్యాకేజ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉన్న ప్రత్యేక సౌకర్యాలు, భీమా రక్షణ, కుటుంబ సభ్యులకు లభించే ప్రయోజనాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా అనేక విలువైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సాధారణ శాలరీ ఖాతాలను నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఖాతాలను స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ఖాతాలుగా మార్చుకోవడం ద్వారా అదనపు ఆర్థిక భద్రతతో పాటు పలు ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఉద్యోగులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు





కూడా ఎస్జిఐ రిష్తే ద్వారా ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందగలరని, అవసరమైన సమయంలో ఆకర్షణీయమైన రుణ సదుపాయాలు, ప్రాధాన్య సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్యాకేజ్ ద్వారా లభించే ప్రయోజనాలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పూర్తి అవగాహన పెంపొందించుకుని వాటిని వినియోగించుకోవాలని సూచించారు.స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా ఒక కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద భీమా రక్షణ ఉంటుందన్నారు.ఎస్జిఐ రిష్తే ద్వారా కుటుంబ సభ్యులకు ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. తక్కువ వడ్డీ రేట్లతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణ సౌకర్యాలు పొందవచ్చని తెలిపారు. ఆధునిక డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, యోనో వంటి సౌకర్యాల ద్వారా సులభమైన బ్యాంకింగ్ లావాదేవీలు పొందవచ్చని తెలిపారు. ప్రాధాన్య కస్టమర్ సేవలు, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు, ఇతర ప్రత్యేక విలువ ఆధారిత ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమకు అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకుని సాధారణ శాలరీ ఖాతాలుగా మార్చుకోవాలని, ఇందుకు సంబంధించి సమీప ఎస్‌బీఐ శాఖను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వనపల్లి శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ రామ్ బరన్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, కలెక్టరేట్ ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ డి. సునీత,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల గ్రామంలో పారిశుద్ధ్యపై ప్రత్యేక డ్రైవ్

■ గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రత కోరకు సహకరించాలి

■ మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలి

■ సర్పంచ్ సామల్ల దేవరాజ్

**వీర్నపల్లి జూలై 15 ప్రజావాణి:** వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా నివారించేందుకు బుధవారం రోజు కంచర్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్



ఆదేశాల మేరకు గ్రామ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి,స్వచ్ఛ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ఇళ్ల చుట్టుపక్కల ఉన్న ప్లాస్టిక్ చెత్త, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, బకెట్లు, డబ్బాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి, ట్రాక్టర్ ద్వారా చెత్తను తరలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సామల్ల దేవరాజ్ మాట్లాడుతూ, డెంగ్యూ దోమలు నిల్వ ఉన్న నీటిలోనే పెరుగుతాయని. కాబట్టి ప్రతి ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వారానికి ఒకసారి కూలర్లు, పూల కుండీల్లోని నీటిని మార్చుతూ ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత. ప్రభుత్వం, పంచాయతీ ఎంత చేసినా ప్రజలు సహకరించకపోతే ఫలితం ఉండదాని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.అలాగే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు,ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం -- హక్కుల సాధనకు టీయూడబ్ల్యూజే నిరంతర పోరాటం

● వేములవాడలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) సభ్యత్వ నమోదు ప్రారంభం..

**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 జులై 2026**జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే హెచ్-143 ప్రధాన లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా స్పష్టం చేశారు. వేములవాడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ.. జర్నలిస్టుల



వృత్తిగత గౌరవాన్ని కాపాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్లు గుర్తుచేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సాధన కోసం రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటాలే శరణ్యమని పేర్కొన్నారు. సమకాలీన సమాజంలో జర్నలిస్టులకు వృత్తిపరమైన సవాళ్లు పెరుగుతున్నాయని, ఇలాంటి తరుణంలో సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ జర్నలిస్టుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు.

# తెలుగు నాట గాంధీజీ గొంతుకగా నిలిచిన దుర్గాబాయి దేశ్‌ముఖ్‌కు ఘన నివాళి

● దుర్గాబాయి దేశ్‌ముఖ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించిన న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల

**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 జులై 2026**భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘసంస్కర్త, న్యాయవాది దుర్గాబాయి దేశ్‌ముఖ్ 117వ జయంతి సందర్భంగా వేములవాడ న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దుర్గాబాయి దేశ్‌ముఖ్ స్వాతంత్ర్యోద్యమంలో విశేష పాత్ర పోషించిన మహనీయురాలని కొనియాడారు. 1909 జూలై 15న రాజమహేంద్రవరం లో జన్మించిన ఆమె చిన్నతనం నుంచే జాతీయ భావాలతో పెరిగి,



గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించారని, జైలు జీవితంలోనే ఉన్నత విద్యను పూర్తి చేసి మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా సేవలందించారని వివరించారు.మహిళల సాధికారత కోసం 1937లో 'ఆంధ్ర మహిళా సభ'ను స్థాపించి విద్య, వృత్తి శిక్షణ, ఉచిత న్యాయ సహాయం అందించారని చెప్పారు. కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు తొలి అధ్యక్షురాలిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యురాలిగా, ప్రణాళికా సంఘం సభ్యురాలిగా దేశ నిర్మాణంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అక్షరాస్యత రంగంలో చేసిన సేవలకు గాను 1971లో యునెస్కో అవార్డు అందుకున్నారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సంగ్రామ నిధికి తన చేతి బంగారు గాజులను విరాళంగా ఇచ్చిన త్యాగశీలి దుర్గాబాయి అని, కాంగ్రెస్ సభకు టికెట్ లేకుండా వచ్చిన జవహర్‌లాల్ నెహ్రూను కూడా నియమ నిబంధనల ప్రకారం అడ్డుకున్న ధీశాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారదతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణపై అవగాహన సదస్సు





**ప్రజావాణి,నంగునూరు, జూలై 15:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కినపల్లి(ఆరెపల్లి )గ్రామపంచాయతీలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సౌమ్య ఆధ్వర్యంలో నీటి సంరక్షణ, తాగునీటి సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తాగునీటి వనరుల పరిరక్షణ, పరిశుభ్రత, నీటి వృథా నివారణపై అవగాహన కల్పించారు. నీటిని వృథా చేయకుండా ప్రతి చుక్కను పొదుపుగా వినియోగించాలని, వర్షపు నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతరాజు రేణుక రమేష్, ఉప సర్పంచ్ నాగారపు అఖిల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుద్దాల పద్మ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్ గూడ వసుమతి, అంగన్వాడీ వర్కర్ పద్మ, ఆశా వర్కర్లు పూదరి లావణ్య, పిడిచెట్టి స్వప్న, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

● రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

● ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 జులై 2026**ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేములవాడ పట్టణ పరిధికి చెందిన 37 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల 57 వేల, వేములవాడ అర్బన్ మండల పరిధికి చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల 66 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందించడం వల్ల వారికి ఆర్థిక భారం తగ్గుతోందని పేర్కొన్నారు...

# అరెంద మల్లారంలో SIR కార్యక్రమం.

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు ఆరెందా మల్లారంలో మంత్రి దుద్ది ళ్ల శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు SIR కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శగ్గం రాజేష్ సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ అనిల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి అక్షిత్ రెడ్డి రాజేందర్ బానేష్ లక్ష్మారెడ్డి శ్రీకాంత్ రవి జిపిఓ మరియు బిఎల్ఓ లు హరిత సత్యమ్మ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను



సేకరిస్తూ సర్వే నిర్వహించడం జరిగింది ప్రతి అర్హత ఓటరు పేర్లు ఓటర్ జాబితాలో సక్రమంగా నమోదయి ఉండేలా బి ఎల్ ఏ లు బిఎల్ఓ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రజలందరూ సహకరించి అవసరమైన వివరాలను అందించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు శత్రాజుపల్లి రెడ్డి సంఘం కీలక నిర్ణయం

● సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిషేధం.. అన్ని కార్యక్రమాలు ప్లాస్టిక్ రహితంగా నిర్వహణ



**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 జులై 2026**ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శత్రాజుపల్లి రెండో వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి, తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని శత్రాజుపల్లిలోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించే ప్రతి శుభకార్యం, వివాహం, సభ, సమావేశం, సామాజిక కార్యక్రమాన్ని ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలని సంఘం నిర్ణయం తీసుకుంది.ఈ సందర్భంగా సంఘం సభ్యులు సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, స్పూన్లు, కవర్లు, క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని తీర్మానించారు. వాటి స్థానంలో కాగితం, ఆకు పాత్రలు, స్టీల్ పాత్రలు లేదా ఇతర పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని నిర్ణయించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేటి నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తే రాబోయే తరాలకు పరిశుభ్రమైన ప్రకృతిని అందించగలమని కౌన్సిలర్ ఏనుగు జ్యోతి, తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ప్రతి కార్యక్రమాన్ని ప్లాస్టిక్ రహిత వేడుకగా నిర్వహించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు ముందుకు వచ్చిన రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొమ్ముల స్వామి రెడ్డి, సంఘ సభ్యులను కౌన్సిలర్ జ్యోతి, తిరుపతి రెడ్డి అభినందించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు.

# శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 15:**పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమర్‌నగర్ పెర్కవాడలో చేపడుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్, నాయకులు చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో 35వ వార్డు అభివృద్ధి కోసం రూ.53.32 లక్షలు




మంజూరయ్యాయని, సంబంధిత అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు.పట్టణంలో కొత్తగా ఇళ్లు నిర్మించుకునే యజమానులు తప్పనిసరిగా మున్సిపల్ నిబంధనలను పాటించాలని, రహదారులకు అవసరమైన సెట్‌బ్యాక్‌ను వదిలి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రజలు నిబంధనలను పాటించడం వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్, మౌలిక వసతుల అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములై తమ ఓటరు వివరాలను నమోదు లేదా సవరణ చేసుకోవాలని, బీఎల్‌వోలు బి ఏల్ వో మున్సిపల్ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు కౌన్సిలర్లు తమ వార్డుల్లో బీఎల్‌వోలు, వార్డు అధికారులతో సమన్వయం చేసుకుని ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీమతి దేవానంది రమాదేవి, టీపీఓ నరేష్, టీపీఎస్ వినయ్, వార్డు అధికారులు మహేష్, సమీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, మెప్మా ఆర్పీ సంధ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల జిపిఎఫ్ లెడ్జర్లు అందుబాటులోకి తేవాలి

● ఎస్ టీ యు జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2023 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఉద్యోగులకు సంబంధించిన ప్రతినెల వేతనం నుండి మినహాయిస్తున్న జిపిఎఫ్ లెడ్జర్లు జిల్లా పరిషత్ అందుబాటులోకి తేలేదని ఎస్టీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం తెలియజేశారు. రిటైర్ అవుతున్నా ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు పార్ట్ ఫైనల్ కోసం అప్లికేషన్స్ చేసుకుంటున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు లెడ్జర్లు లేకపోవడం వలన ప్రతి నెల మినహాయించే జిపిఎఫ్ మినహాయింపును షెడ్యూలను డిడిఓ ద్వారా వారి దరఖాస్తులకు జత చేయాల్సి వస్తుందని తెలిపారు. లెడ్జర్లు కనక పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఒక ఉద్యోగి యొక్క పూర్తి జిపిఎఫ్ ఖాతాకు సంబంధించిన మినహాయించిన డబ్బులు సమాచారం అందుబాటులో ఉంటుందని తెలిపారు.రిటైర్ అవుతున్న ఉద్యోగికి ఇది ఒకింత ప్రహసనంగా మారిందని వాపోయారు. ఇక ఇప్పటివరకు రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రతినెల బకాయిలకు సంబంధించి పార్ట్ ఫైనల్ మరియు ఫుల్ పేమెంట్ ఏ సంవత్సరం, ఏ నెల వరకు విడుదల అయినాయో ఇంతవరకు సమాచారం తెలియజేయడం లేదు. ఇకనైనా జిల్లా పరిషత్ స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఖాతాలకు సంబంధించిన లేడ్జర్లు తయారు చేయాలని, అదే విధంగా ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న బకాయిల జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ మరియు ఫుల్ పేమెంట్ వివరాలు విడుదల చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ కోరారు.

# జహీరాబాద్‌లో టీ వై జె ఎఫ్ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా






**మన సమగ్ర ప్రజావాణి జులై 15సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ వై జె ఎఫ్) యూనియన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు జానారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో, టీ వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే టీ వై జె ఎఫ్ ప్రధాన లక్ష్యమని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను సంఘటితం చేస్తూ వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామన్న, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాజేశ్వర్, టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామగళ్ల నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబుబకర్, ఎన్ఎస్ ఛానల్ ఎండీ నర్సింలు, ఎడిటర్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా టీ వై జె ఎఫ్ జిల్లా సభ్యురాలు సంగీత, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రవీణ్ కుమార్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, జహీరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వీరేశం, సభ్యులు మహమ్మద్ సర్దార్ అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి,జూలై15 ప్రజావాణి:** మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి శంకర్ తండ్రి జంగిటి రాజయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులికృష్ణ, వార్డు సభ్యుడు బోనగం రమేష్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, బెజ్జంకి ఆలయ మాజీ కమిటీ ఛైర్మన్ జెల్లా ప్రభాకర్,పుర్మ నారాయణ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పేదలకు వరంగా సీఎం రిలీఫ్ ఫండ్: నీలం మధు ముదిరాజ్

● లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**పటాన్చెరువు, జూలై 15 (ప్రజావాణి):**ఆపత్కాలంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సంజీవనిలా మారిందని, నిరుపేదల ఆరోగ్య భద్రతకు ఈ నిధి ఎంతో భరోసానిస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అమీన్పూర్ డివిజన్‌కు చెందిన అనసుజకు రూ.60,000, గుమ్మడిదలకు చెందిన సీహెచ్ శ్రీనివాస్‌కు రూ.47,500, ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామానికి చెందిన సంగన్నగారి మహేష్‌కు రూ.60,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందన్నారు. సమయానికి వైద్యం అందక అప్పుల పాలవుతున్న అనేక కుటుంబాలను ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఆదుకుంటోందని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు నిరుపేదలు అధైర్యపడకుండా ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని, నియోజకవర్గంలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిధులు త్వరగా మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపాలెంలో దళితుల స్మశాన వాటిక నిర్మించాలి

● వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య



**ప్రజావాణి వేములపల్లి జూలై 15**వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం గ్రామంలోనీ దళితులకుస్మశాన వాటికను ఏర్పాటు చేసి ప్రహరీగోడను నిర్మించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లారీ ఐలయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై సర్వే నిర్వయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న నేటికి అనేక గ్రామాలలో దళితులు చనిపోతే బొంద పెట్టడానికి స్మశాన వాటికలు లేవని వెంటనే స్థలం కేటాయించి నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు శెట్టిపాలెం గ్రామంలోని దళిత వాడకు మిషన్ భగీరథ మంచినీటి సప్లై లేదని లేకపోవడం మూలంగా తీవ్రమైన ఇబ్బందులు దళిత ప్రజలు పడుతున్నారని వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ దళితులకు ఇంటి స్థలానికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అర్హులైన దళిత పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలి ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారందరికీ ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని నేటికి ఇవ్వలేదు అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 ప్రతి కుటుంబానికి ఇస్తామని చెప్పారు అది కూడా నేటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు దళిత పేదలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిచో దళితుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టం ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు గండమల్ల రాములు ,రెమిడాల పరశురాములు, పెంటమల్లసుకన్య ,గ్రామ నాయకులు వనపట్ల లక్ష్మమ్మ ,కోడిరెక్క నిర్మల, కూనపురి సుజాత ,కోడి రెక్క నరసింహా ,దయాకర్, దీపిక, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ లోనే ఇసుక బుకింగ్ ప్రక్రియ జరగాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక సరఫరా ఆన్లైన్ లోనే బుకింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇసుక సరఫరాపై వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక సరఫరా ఆన్లైన్ లో పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు. జిల్లాలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ఎంత పరిమాణం ఇసుక, ఎక్కడెక్కడి నుండి పొందింది నివేదిక స్సమర్పించాలన్నారు. ఇసుకను టీజీఎండీసీ, స్యాండ్ బజార్, స్థానికంగా సమకూర్చుకోవాలని, ఇదీ బుకింగ్ ఆన్లైన్ లోనే చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని స్యాండ్ బజార్ లలో 1000 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. ఇసుక రీచ్ ల వారీగా వచ్చిన ఆదాయం వివరాలు వెంటనే సమర్పించాలని, ఇట్టి ఆదాయాన్ని నిబంధనల మేరకు ఆయా గ్రామ పంచాయతీ తదితరాలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ శాఖలు తమ తమ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సమస్యలు ఉంటే వెంటనే నివేదిక అందించాలని, అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖలచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి అలసత్వం లేకుండా, నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనుల పూర్తికి కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీవో టిజిఎండిసి జి. శంకర్, మైన్స్ ఏజి ఏ. రమేష్,విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, పీఆర్ ఇఇ లు మహేష్ బాబు, రామకోటి, డిఇ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శర్మ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్‌లోకి వెంటనే నీరు విడుదల చేయాలి

● దర్గపల్లి గ్రామ ప్రజల విజ్ఞప్తి



**ప్రజావాణి, సిద్దిపేట జిల్లా,నంగునూరు, జూలై 15:** కాళేశ్వరం ప్రాజెక్ట ద్వారా రంగనాయక సాగర్‌లోకి వెంటనే నీటిని విడుదల చేసి, దర్గపల్లి వాగు పరిధిలోని చెక్‌డ్యామ్‌లను నింపి రైతులకు సాగునీరు అందించాలని నంగునూరు మండలం దర్గపల్లి గ్రామ ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు లేక రెండు నెలలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం సాగునీరు అందుబాటులో లేకపోవడంతో ఖరీఫ్ పంటల సాగు సందిగ్ధంలో పడింది. వర్షాభావ పరిస్థితులతో పాటు కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో పంటలు వేసేందుకు రైతులు వెనుకంజ వేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రంగనాయక సాగర్‌లోకి కాళేశ్వరం జలాలను విడుదల చేస్తే దర్గపల్లి వాగు ద్వారా చెక్‌డ్యామ్‌లు నిండడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు పెరిగి, వ్యవసాయ బావులు, బోర్లకు కూడా నీరు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దర్గపల్లి సర్పంచ్ పెంబర్ల శైలజ రమేశ్ ఆధ్వర్యంలో రైతులు బుధవారం మాట్లాడుతూ ప్రస్తుతం సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కాళేశ్వరం పంపులను ప్రారంభించి రంగనాయక సాగర్‌కు నీటిని విడుదల చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన సమయంలో సాగునీటిని విడుదల చేశారని చెప్పారు. రైతులకు సరిపడా యూరియా, ఎరువులను అందించారని తెలిపారు. రైతు బంధు వంటి పథకాల ద్వారా పెట్టుబడి సాయం అందించి వ్యవసాయ రంగానికి అండగా నిలిచిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పంటల సాగు సాఫీగా సాగేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి, ఆలస్యం చేయకుండా కాళేశ్వరం పంపులను ఆన్ చేసి రంగనాయక సాగర్ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చెక్‌డ్యామ్‌లు నిండితే కేవలం దర్గపల్లి గ్రామానికే కాకుండా పరిసర ప్రాంత రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. సాగునీరు అందుబాటులోకి వస్తే రైతులు ఖరీఫ్ పంటల సాగును ప్రారంభించగలరని చెప్పారు. భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య కూడా కొంత వరకు పరిష్కారమవుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దర్గపల్లి గ్రామానికి చెందిన రైతులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# యాదవ సమాజాన్ని అవమానించే వ్యాఖ్యలు సహించం:

● జక్కిడి శివచరణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి :బండి దేవేందర్ యాదవ్





**తంగళ్లపల్లి ప్రజావాణి జూలై 15** యాదవ సమాజానికి చెందిన ఈశ్వరమ్మపై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ తంగళ్లపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ నేతృత్వంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టిన నాయకులు, యాదవ సమాజాన్ని కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈశ్వరమ్మపై చేసిన వ్యాఖ్యలు యాదవ సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక వర్గాల మనోభావాలను గాయపరిచేలా ఎవరైనా మాట్లాడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అనంతరం జక్కిడి శివచరణ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి యాదవ సంఘం నాయకులు యత్నించగా పోలీసులు అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. జక్కిడి శివచరణ్ రెడ్డి వెంటనే యాదవ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాలతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు మోతె మహేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, సహాయ కార్యదర్శి చెన్నవేణి తిరుపతి, ప్రచార కార్యదర్శులు లచ్చయ్య, కొమురయ్య, శ్రీధర్, గంగాధర్, శ్రీశైలం, రంగయ్య, మహేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ డిప్యూటీ హై కమిషన్ ప్రతినిధి నళిని రఘురామన్ ను కలిసిన ఎమ్ ఎల్ ఏ

● ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ ప్రతినిధి నళిని రఘు రామన్ తో ఉప్పల్‌కు సంబంధించిన వీసా, విద్యార్థుల సమస్యలపై చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెం.1లో ఉన్న తాజ్ డెక్కన్ హోటల్‌లో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ ప్రతినిధి నళిని రఘు రామన్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులకు సంబంధించిన వీసా అంశాలు, ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, అలాగే భవిష్యత్తులో విద్యార్థులకు మరింత సహకారం అందించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఉప్పల్ నియోజకవర్గ విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వర్ రావు జెట్టా కిషోర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

- నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు త్వరిత న్యాయం అందించాలని సూచన
- కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు, సీసీ కెమెరాల విస్తరణపై దృష్టి పెట్టాలని ఆదేశం







**పటాన్‌చెరు, జూలై 15 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) పరితోష్ పంకజ్, ఐపీఎస్ బుధవారం పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్‌తో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం డీఎస్పీ కార్యాలయ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కీలక కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో ట్రాఫిక్ సమస్యలు, వలస కార్మికుల రాకపోకల నేపథ్యంలో ఆస్తి సంబంధిత నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాలను గుర్తించి పగలు, రాత్రి బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించి, గ్రామాల్లో నేరాల నివారణపై అవగాహన కల్పించాలని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు వివరించి వాటి విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని రికార్డులు సీసీటీఎన్ఎస్‌లో నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. డీఎస్పీ కార్యాలయ రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ తనిఖీలలో డీఎస్పీ ప్రభాకర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వ్యసనం సమాజానికి యువతకు తీరని నష్టాన్ని కలిగిస్తుంది

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మాదక ద్రవ్యాల వ్యసనం సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని శారీరక, మానసిక సమస్యలకు గురిచేస్తుందని డ్రగ్స్ నివారించడానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్య నిర్మూలన సమావేశానికి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈసందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని అందులో భాగంగా సంక్షేమ శాఖల అధికారులు ప్రతి నెల బాలుర హాస్టల్స్ లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై వైద్య శాఖ వారు తగినవిధంగా అవగాహన కల్పించాలని అవసరమైన మేరకు వైద్య సదుపాయం కల్పించాలన్నారు. డ్రగ్స్ వాడకం తో కలిగే మానసిక, శారీరక సమస్యల పై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. పోలీసు శాఖ వారు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, సున్నితమైన ప్రదేశాలలో సమర్థవంతమైన నిఘాతో డ్రగ్స్ నిర్మూలనకు చ్యరలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, కాలేజీల పై ప్రత్యేక నిఘాతో పర్యవేక్షించాలన్నారు సంబంధిత శాఖల వారు ప్రణాళిక కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నిర్వహించిన కార్యక్రమాల వివరాలను తమకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా ను ముందుంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, డ్రగ్ ఇన్స్పెక్టర్ మౌనిక, అడిషనల్ డిసిపిలు కుత్బుల్లాపూర్ పురుషోత్తం, కూకట్ పల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలంలో రూ.48 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

- సీసీ రోడ్లకు భూమిపూజ.. పీఏసీఎస్ భవనం ప్రారంభం..
- 68 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**బెజ్జంకి జూలై15(ప్రజావాణి** మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ బుధవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ముత్తన్నపేట గ్రామంలో సీఆర్ఆర్--ఎస్‌సీపీ పథకం కింద రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం బెజ్జంకి గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతనంగా నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 68 మంది లబ్ధిదారులకు రూ.18,72,600 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్,ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పోచయ్య, ముత్తన్నపేట సర్పంచ్ గుర్రాల అనురాధ, బాల్ నరసింహారెడ్డి, బైర సంతోష్, ఎర్రల రాజు, బోనగం రమేష్,రావుల నర్సయ్య, జెల్లా ప్రభాకర్, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, పుర్మ నారాయణ రెడ్డి, చెన్నారెడ్డి, గాజ శ్రీనివాస్, సోషల్‌మీడియా కన్వీనర్ కుంటహరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే కుల సంఘాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

- స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్
- మూడో బ్రిడ్జి నిర్మాణ పనులను, సర్వీస్ రోడ్డు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను పరిశీలించిన విప్





**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 జులై 2026:** వేములవాడ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంజూరైన బీసీ భవన్,అంబేద్కర్ భవన్, క్రిస్టియన్ భవన్, ఎస్టీ భవన్,నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వేములవాడ పట్టణంలో ఆయా భవనాల నిర్మాణానికి స్థలాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.. నాలుగు భవనాలకు ఒక్కో భవనానికి 1 కోటి 30 లక్షలు మంజూరు కేటాయించగ టెండర్లు కూడా పూర్తి కావడం జరిగింది..భవన నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు విప్ సూచించారు.. సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడేలా నాణ్యమైన సౌకర్యాలతో ఈ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ,తిప్పాపూర్‌లో నిర్మాణంలో ఉన్న మూడో బ్రిడ్జి పనులను విప్ పరిశీలించారు. ప్రస్తుతం పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బ్రిడ్జి అందుబాటులోకి వస్తే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. అదేవిధంగా తిప్పాపూర్ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు సులభంగా చేరుకునేందుకు సర్వీస్ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు..వేములవాడ పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అభివృద్ధి పనిని స్వయంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని విప్ తెలిపారు.

# మొక్కలు నాటేందుకు సిద్ధంగా పెట్టాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వన మహోత్సవంపై అటవీశాఖ, వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** వర్షాలు కురిసిన తరువాతే మొక్కలు నాటేందుకు సిద్ధంగా పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యంపై జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వివిధ పథకాల కింద గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటిని అటవీశాఖ అధికారులు పరిశీలించాలని సూచించారు. వర్షాలు కురిసిన తరువాతే ఏర్పాట్లు చేసి.. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు.నీటి పారుదల శాఖ స్థలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అటవీ ప్రాంతాలు, మున్సిపల్ డంపింగ్ యార్డులు, ఫారెస్ట్ అర్బన్ పార్క్, ఎక్సైజ్ శాఖ, నూతన రహదారుల వెంట మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో నర్సరీలు ఉండాలని స్పష్టం చేశారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యం మొత్తం 8,65,200 గా లక్ష్యాన్ని నిర్ణయించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం. జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్--2026 పంటల భీమా పథకం( క్రాప్ ఇన్సూరెన్స్) ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి -- మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ



**వత్సవాయి జూలై 15 మన ప్రజావాణి** మండలములో మంగోల్లు,, దేచుపాలెం గ్రామాల లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ పాల్గొని రైతులకు ఖరీఫ్--2026 పంటల భీమా పథకాలు( క్రాప్ ఇన్సూరెన్స్ )గురించి , ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో అనుసరించాల్సిన సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (పి ఎం ఎఫ్ బి వై), సవరించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్ డబ్ల్యూ బి సి ఐ ఎస్)కింద రైతులు తప్పనిసరిగా తమ పంటలను ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, అనావృష్టి, తుఫానులు తదితర కారణాలతో పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడమే ఈ పథకాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రైతులు మీసేవ లేదా కామన్ సర్వీస్ సెంటర్ నందు ఇన్సూరెన్స్ చేయించుకొనుటకు ఆధార్ కార్డు, భూ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు తదితర అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. ఖరీఫ్--2026 పంటల బీమా నమోదు గడువులు, రైతు వాటా ప్రీమియం వివరాలు ఈ విధంగా ఉన్నాయని తెలిపారు. పత్తి (ఆర్ డబ్ల్యూ బి సి ఐఎస్) -- 1,900 (చివరి తేదీ: 24-07-2026), వరి -- 850 (15-08-2026), మిరప -- 1,800 (31-07-2026), మొక్కజొన్న -- 370 (31-07-2026), రైతులు చివరి తేదీల వరకు వేచి ఉండకుండా ముందుగానే పంటలను క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకుని బీమా పథకాల ప్రయోజనాలను పొందాలని తెలిపారు .ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వలన వర్షం తక్కువ వున్న నేపథ్యంలో ప్రత్తి పంట కి 13:0:45 ను 10గ్రాములు లీటరు నీటికి లేదా 19:19:19 ను 10గ్రాములు లీటరు కలిపి స్ప్రే చేసుకోవాలి అని అలాగే తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని, సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేలలో తేమ నిల్వ ఉండి పంటలకు మేలు జరుగుతుందని వివరించారు.అలాగే ఏ.పీ ఏ. ఐ. ఎం.ఎస్. యాప్ ద్వారా ఎరువులు పంపిణీ విధానం పై అవగాహన కల్పించారు రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఇంచార్జి వెంకటేష్ , పశు సంవర్ధక శాఖ సిబ్బంది సురేష్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాణి,రైతులు పాల్గొన్నారు.

# రిసోర్స్ పార్క్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

- పర్యావరణ పరిరక్షణ, చెత్త నిర్వహణపై అవగాహన కార్యక్రమం





**సిరిసిల్ల, ప్రజావాణి** సిరిసిల్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య విభాగం నిర్వహించిన రిసోర్స్ పార్క్ సందర్శన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణితో కలిసి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ... పట్టణంలో ప్రజల నిత్యావసరాలు, వ్యాపార కార్యకలాపాల వల్ల ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి, శానిటరీ, హానికరమైన చెత్తగా వేర్వేరుగా సేకరించి, వాటిని పునర్వినియోగంలోకి తీసుకురావడానికి మున్సిపాలిటీ చేపడుతున్న చర్యలను వివరించారు. డంపింగ్ యార్డులో చెత్తను పడేయడం కంటే, చెత్త నుంచి ఆదాయం సమకూరేలా రీసోర్స్‌గా మార్చే విధానాలను అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం, ఇంకుడు గుంతలు నిర్మించకుండా నీటిని వృథా చేయడం వల్ల భవిష్యత్తులో నీటి కొరతతో పాటు పర్యావరణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. స్వచ్ఛత నియమాలను పాటిస్తూ, నీటి వనరులను పరిరక్షించి సిరిసిల్లను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పాలకవర్గ సభ్యులు తడి చెత్తతో తయారుచేస్తున్న విండ్రో కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలను పరిశీలించారు. అలాగే పొడి చెత్తను వేర్వేరు రకాలుగా వర్గీకరించి రీసైక్లింగ్‌కు ఎలా పంపిస్తున్నారనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిశ్రమ చెత్తను రీసైక్లింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన యంత్రాల పనితీరును కూడా పరిశీలించారు. అనంతరం ఇంకుడు గుంతల అవసరాన్ని వివరిస్తూ భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. రిసోర్స్ పార్కులో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతును చాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, శ్రీ గ్రీన్ వర్ల్డ్ ఫౌండేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పాటుపడదాం



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూలై 15**గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరం పాటు పడదామని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరో వార్డులో ఉపాధి హామీ పథకం లో 5 లక్షలు మంజూరు కాగా ఆకుల శంకర్ ఇంటి నుండి మత్స్య స్వామి ఇంటి వరకు అట్టిసీసీ రోడ్డు పనులను సర్పంచ్,వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబిలి రాజేందర్,వార్డు సభ్యులు పిడుగు సది, గాదెలతా,వడ్లకొండ వసంత,గరిగంటి కృష్ణ, గరిగంటి పద్మ,గ్రామ కార్యదర్శి బచ్చుల ప్రసాద్, కారోబా రాచకొండ భీమరాజు,నాయకులు వడ్లకొండ శంకర్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో సత్తా చాటిన ఎల్కతుర్తి ఆల్టిట్యూడ్ పాఠశాల విద్యార్థులు.

- వివిధ బెల్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (షోటోకాన్ స్టైల్) ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీల్లో సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరోసారి మంచి పేరు తీసుకొచ్చారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు వివిధ బెల్ట్‌లను సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు.ఈ పోటీల్లో సి.హెచ్. ఈశాన్విక,సి.హెచ్. హత్విక్,తేజశ్రీ గ్రీన్ బెల్ట్ సాధించగా,మోక్ష శ్రీ ఎల్లోబెల్ట్,వర్ణిక్ బ్లూబెల్ట్,పర్ణిక బ్రౌన్ బెల్ట్ సాధించి తమ ప్రతిభను నిరూపించారు. విద్యార్థుల విజయంతో పాఠశాలలో ఆనందోత్సా హాలు నెలకొన్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్య కూడా ఎంతో అవసరమని అన్నారు.కరాటే ద్వారా క్రమశిక్షణ, ధైర్యం,ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునే సామర్థ్యం కూడా వస్తుందని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలని, భవిష్యత్ జీవితంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు,యోగా,కరాటే వంటి సహపాఠ్య కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. పిల్లలను కరాటే శిక్షణకు ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ మర్రి అశోక్,వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి హర్షం వ్యక్తం చేస్తూ,కరాటేలో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను అభినందించారు. విజేతలకు ఉపాధ్యాయులు,సహ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు లావణ్య,ఆశాబేగం,సురేష్,రమేష్,సరిత, లలిత,సుమలత, మమత,కవిత,స్వప్న, కృష్ణ, కావ్య, రక్షణ, గీత, రమ్య తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. పాఠశాల యాజమాన్యం భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మరింత ఉన్నత స్థాయి కరాటే శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తామని పేర్కొంది.

# బీఎస్పీ పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లె ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నిక

- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అధ్యక్షతన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమీటీ సమావేశం





**జమ్మికుంట జులై 15 (ప్రజావాణి):** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అధ్యక్షతన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమీటీ సమావేశం జరిగిందిఈ సమావేశానికి పాల్గొన్న బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ రావు విశిష్ట అతిధిగా సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న అతార్ సింగ్ రావు రాష్ట్ర కమీటీ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లె ప్రశాంత్ ని ప్రకటించారు ఈ సందర్భంగా అతార్ సింగ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి, యూపీ మాజీ ముఖ్యమంత్రి బెహెన్ జీ మాయావతి ఆదేశానుసారం యువతకు పార్టీలో విస్తృత అవకాశాలు కల్పించాలని గుర్తుచేశారుఆ క్రమంలోనే గత కొన్ని సంవత్సరాలుగా బీఎస్పీ పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న పల్లె ప్రశాంత్ ప్రత్యేకంగా అభినందించారుబీఎస్పీ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఇతర కులాల్లోని పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంవత్సరాలు మాయావతినాయకత్వం లో పనిచేస్తుందని గుర్తుచేశారు ఓబీసీ వర్గాలనుయువకులను విద్యావంతులను పార్టీకి జోడించబంలో పల్లె ప్రశాంత్ కృషి చేయాలని ఉపేదేశించారు తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన పల్లె ప్రశాంత్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాం కృష్ణ, జోన్ చీఫ్ ఇంచార్జులు దాగిల్ల దయానందరావు, నిషాని రామచంద్రం, బోడపట్ల ఈశ్వర్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు జోన్ ఇంచార్జులు, పార్లమెంట్ ఇంచార్జులు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్ హాన్మకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రశాంత్ పలు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించాలి

- ఆంధ్రప్రదేశ్,కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.
- ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ.




**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం గతంలో కేటాయించిన అసైన్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు ముఖ్యంగా దళితులు ఆదివాసీలు గిరిజన కుటుంబాల జీవనోపాధి కోసం ప్రభుత్వం అసైన్ భూములను కేటాయించిందన్నారు.అయితే ప్రస్తుతం అసైన్ భూములపై ఉన్న చట్టపరమైన పరిమితుల కారణంగా అత్యవసర ఆర్థిక అవసరాలు వచ్చినప్పుడు ఆ భూములను విక్రయించలేని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో వేలాది పేద కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రభుత్వ ఉద్దేశం పేదలకు ఆస్తి కల్పించడం అయినప్పటికీ పూర్తి హక్కులు లేకపోవడం వల్ల వారు ఆ భూములను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్ భూములకు పూర్తి హక్కులు కల్పిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఆ హామీని వెంటనే అమలు చేసి అసైన్ భూముల పట్టాదారులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు.అలాగే పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు అసైన్ లేదా ప్రభుత్వం కేటాయించిన భూముల విషయంలో పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివిధ దశల్లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓలు) విధానాలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వం కూడా సమగ్ర విధానాన్ని రూపొందించాలని ఆయన సూచించారు. పేదల జీవనోపాధి ఆర్థిక స్వావలంబన సామాజిక న్యాయం లక్ష్యంగా పూర్తి హక్కులు కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని అడ్డూరి అనిల్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

# యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నుంచి 5 వేల మందితో హాజరు కావాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- నిరుద్యోగ హామీల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం
- యువ సంగ్రామ సదస్సు, ఎస్ఐఆర్‌పై ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు, జూలై 15 (ప్రజావాణి):** ఈ నెల 18న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని, పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి కనీసం 5 వేల మంది యువత, పార్టీ కార్యకర్తలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
బుధవారం పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నిరుద్యోగ డిక్లరేషన్లో యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను నేటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, నియామకాల ప్రక్రియలో జాప్యం చేస్తూ యువతను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు.ప్రతి గ్రామం, ప్రతి వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించి యువతను పెద్ద ఎత్తున సమీకరించాలని, పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలు, డివిజన్లు, గ్రామాల నుంచి ఐదు వేల మంది యువత, కార్యకర్తలు సరూర్‌నగర్ సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ఇంటింటికీ వెళ్లి సహకరించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పటాన్‌చెరు నియోజకవర్గాన్ని ఎస్ఐఆర్ అమలులో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విజయవంతానికి కౌన్సిలర్లు సహకరించాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయం: చైర్మన్ పుల్కం రాజు
- బీఎల్‌వోలకు కౌన్సిలర్లు అందుబాటులో ఉండాలి: తహసీల్దార్ జయంత్





**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 జులై 2026** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేసేందుకు స్థానిక వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. బుధవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ సంయుక్త ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమ అమలు తీరు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించి, పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక కార్యక్రమం సాగుతోందని పేర్కొన్నారు. వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు)కు స్థానిక కౌన్సిలర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడిని ఓటరుగా నమోదు చేయించేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ. వార్డుల వారీగా ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ విజయవంతానికి వార్డు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక లేదా ఇతర సమస్యలను వెంటనే పైఅధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం తహసీల్దార్ జయంత్ మాట్లాడుతూ.. బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమ విశిష్టతపై పూర్తి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తప్పుల సవరణ, చిరునామాల మార్పుతో పాటు మరణించిన వారి వివరాల తొలగింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారానే ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించడం సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్ శ్రీధర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శ్రీధర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ లో యువత, స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు చురుకుగా పాల్గొనాలి

- మై భారత్ పోర్టల్ ను ప్రారంభించిన కలెక్టర్
- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మై భారత్ పోర్టల్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్, మేడ్చల్-మల్కాజిగిరితెలంగాణ దేశ నిర్మాణ కార్యక్రమాలలో యువత భాగస్వామ్యాన్ని గరిష్ఠం చేసే లక్ష్యంతో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్, ఈ రోజు మై భారత్ పోర్టల్‌లో నమోదు కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఫైజాన్ అహ్మద్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి, 15 నుండి 29 ఏళ్ల మధ్య వయస్సు గల అర్హులైన యువత అంతా మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సేవ, అనుభవపూర్వక అభ్యాసం, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవ భారత ప్రభుత్వం చేపట్టిన వివిధ యువజన-కేంద్రీకృత కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాలను ఈ వేదిక కల్పిస్తుందని ఆయన వివరించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ నమోదు కార్యక్రమంలో విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, యువజన సంఘాలు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు ఇతర భాగస్వామ్య పక్షాలు చురుకుగా పాల్గొని, అర్హులైన యువత గరిష్ఠ సంఖ్యలో నమోదు చేసుకునేలా చూడాలని ఆయన కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్, ఆఫీస్ అసిస్టెంట్ డి. శ్రీశైలం పాల్గొన్నారు. వీరు నమోదు ప్రక్రియతో పాటు, మై భారత్ పోర్టల్ ద్వారా నమోదైన యువతకు లభించే ప్రయోజనాలు, అవకాశాల గురించి ఈ సందర్భంగా వివరించారు.ఈ విస్తృత నమోదు కార్యక్రమం కళాశాలలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణ స్థానిక సంస్థలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలలో అవగాహన కార్యక్రమాలు అక్కడికక్కడే నమోదు చేసుకునే శిబిరాల ద్వారా నిర్వహించబడుతుంది.ఈ ప్రచార కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం సహకారంతో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ విభాగం సమన్వయం చేస్తోంది.అర్హులైన యువత అంతా మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో చురుకుగా భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు

# కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో మృతి

- రామ్మూర్తి మృతితో ఆయన భార్య సుజాత ఇద్దరు కుమార్తెలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు
- తండ్రి మరణాన్ని తట్టుకోలేక చిన్న కుమార్తె సాయి ప్రీతి తన తండ్రి చితికి నిప్పుఅంటించింది







**జమ్మికుంట జులై 15 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపిందిరామ్మూర్తి మృతితో ఆయన భార్య సుజాత ఇద్దరు కుమార్తెలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. తండ్రి మరణాన్ని తట్టుకోలేక చిన్న కుమార్తె సాయి ప్రీతి తన తండ్రి చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించిందిఈ హృదయవిదారక దృశ్యం చూసిన బంధువులుగ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు అనంతరం రామ్మూర్తి భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామమైన పెద్దపల్లి జిల్లా కొలనురు గ్రామానికి తరలించగా కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు, గ్రామస్థుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు రామ్మూర్తి మృతితో కొల్లూరు గ్రామంలోనూ జమ్మికుంట పట్టణంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయిఒక కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోగా ఈ ఘటన స్థానిక ప్రజలను కూడా తీవ్రంగా కలచివేసింది.

# పలాస డివిజన్లో వైద్యము పేరుతో భారీగా ఆర్థిక మోసం ?

- సాధారణ ప్రసవాలకు అవకాశము ఉన్న సర్జికల్ ఆపరేషన్లు ఎందుకు?
- సిజీరియన్లకే మక్కువ చూపుతున్న కొందరు వైద్యులు
- వైద్యము పేరుతో భారీ ఆర్థిక దోపిడి ,?
- నార్మల్ డెలివరీకు అవకాశము ఉన్న.. పెరుగుతున్న సిజేరియన్ ఆపరేషన్లు.?
- అబ్ సేటమి అలాగే ఫోర్ షిప్స్ వైద్యం మరిచి పోయిన వైద్యులు ?





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోనీ కొన్ని ప్రవేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు జరిగే విధానము లో అర్థిక దోపిడి చేస్తున్నారు.ఇందులో భాగంగా ముక్యంగా జంట పట్టణాల్లో 75 శాతము వరకు సీజీరేయన్ ల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.. అమలు కాని సర్కార్ నిబంధనలు..అవకాశం ఉన్న ధనం కోసం సిజేరియన్ సర్జరీలు..

ఓ స్వచ్ఛంద సంస్థ వెల్లడించిన వివరాలు

నిజానికి భగవంతుడు తర్వాత దేవుడు అని పేరుగాంచిన వైద్యులు ఇప్పుడు కొందరు డాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా వైద్యము చేయడం వల్ల ఇక్కడ పెద్ద చర్చ జరుగుతుంది. భగవంతునితో సమానంగా పేరు తెచ్చుకున్న వైద్యులు కొందరు తమ జేబులు నింపుకునేందుకు వీలుగా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం పేరుతో అక్రమ సంపాదనకు.పూనుకున్నారనీ ఇక్కడ చర్చ జరుగుతుంది..దీనికి సంబంధించి ఒక స్వచ్ఛంద సంస్థ వివరాలు ఇలా ఉన్నాయి. గర్భస్థ మహిళలపై ఆదాయం పెంచు కునేందుకు వీలుగా ఇక్కడ వైద్యం అందిస్తున్నారు అన్న సమాచారం ఉంది.. ముఖ్యంగా అవసరం లేకుండా సిజేరియన్ అంటే తల్లి లేదా బిడ్డకు వైద్య పరమైన కారణాలు లేనప్పటికీ, తల్లి అభ్యర్థనపై చేయించుకోవడం, దీనిని 'తల్లి కోరికపై సిజేరియన్ డెలివరీ' ఇది ఒక శస్త్రచికిత్స, కానీ వైద్యులు సాధారణంగా సాధారణ ప్రసవానికే ప్రాధాన్యత ఇస్తారు.. నార్మల్ డెలివరీ అవకాశమున్న దనార్ధన కోసం అవసరం లేకుండా సిజేరియన్ ఆపరేషన్ చేస్తున్నారని ఓ స్వచ్ఛంద సంస్థ వెల్లడి చేసింది.. మహిళలు గర్భస్థం డెలివరీ టైంలో తీసుకోవలసిన వైద్యులు. ఫోర్ సిప్స్ అబ్ సాటమీ లాంటి వైద్యం అందించే పరిస్థితి ఉన్నప్పటికీ.. అది కష్టతరమని దానికి సమయం ఎక్కువగా తీసుకుంటుందని ఆలోచించుకొని కొందరు వైద్యులు సిజేరియన్ కే మక్కువ చూపుతున్నారని ఆ సంస్థ వెల్లడించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .

ప్రసవ సమయంలో సమస్యలు తలెత్తినప్పుడు (ఫేటల్ డిస్ట్రెస్, కార్డ్ (ప్రాబ్లమ్స్) లేదా తల్లికి గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు సిజేరియన్ అవసరం కావచ్చు, కానీ ఆరోగ్యకరమైన గర్భంలో అవసరం లేకపోతే సాధారణ ప్రసవమే ఉత్తమం.సిజేరియన్ అవసరమయ్యే పరిస్థితులు (వైద్యపరంగా) ప్లాసెంటా ప్రివియా. మాయ గర్భాశయ ద్వారం కరివేక్స్ ను కప్పివేయడం.అమ్బిలికల్ కార్డ్ ప్రోలాప్స్, బిడ్డ కన్నా ముందు బొడ్డుతాడు జారిపోవడం.ఫేటల్ డిస్ట్రెస్: ,బిడ్డ గుండె కొట్టుకునే వేగంలో సమస్యలు.బ్రీచ్ ప్రెజెంటేషన బిడ్డ పాదాలు లేదా పిరుదులు ముందు ఉండటం (కొన్ని సందర్భాల్లో).అబ్స్ట్రక్షన్ పెద్ద ఫైబ్రాయిడ్లు లేదా ఎముక విరగడం వంటివి.గతంలో సిజేరియన్:లు చేసేవారు. కొన్నిసార్లు గతంలో సిజేరియన్ అయినవారికి కూడా మళ్ళీ సిజేరియన్ అవసరం కావచ్చు.తల్లి కోరికపై సిజేరియన్ కొన్నిసార్లు, వైద్యపరమైన అవసరం లేనప్పటికీ, తల్లులు వ్యక్తిగత కారణాల వల్ల సిజేరియన్ కోరుకోవచ్చు:ప్రసవ భయము( ఫీవర్ అఫ్ ఫైన్): యోని ప్రసవంలో నొప్పిని నివారించడానికి.నొప్పిని నివారించడం (ఎవైడు ఫైన్) ప్రసవ సమయంలో కలిగే నొప్పిని తప్పించుకోవడం.నియంత్రణ అండ్ ప్రణాళిక ప్రసవ తేదీని ముందుగా నిర్ణయించుకోవడం.ఆందోళన యాంగ్జైటీ ప్రసవం గురించి అధిక ఆందోళన ఉండటం.

ముఖ్య గమనిక వైద్యులు సాధారణంగా సిజేరియన్ అనేది అవసరమైనప్పుడు మాత్రమే చేయాలని సూచిస్తారు,నిపుణులు ...

# సూపర్ రైస్ లో ప్లాస్టిక్ కల్తీ జరుగుతుంది.

- వినియోగదారుల ఆరోగ్యము తో బిజినెస్?
- అధికారులు తనిఖీలు లేవు ?













**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస కేంద్రంగా రేషన్ కార్డులు దారులు బియ్యాన్ని తక్కువ ధరకు కొని ఆ బియాన్ని మిల్లులో రీసైక్లింగ్ చేసి అవే బియ్యాన్ని సూపర్ రైస్ గా అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.అయితే ఇక్కడ పలాస కేంద్రంగా రేషన్ కార్డుదారులు బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి మిల్లులో రేషన్ బియ్యాన్ని సూపర్ బియ్యము గా తయారు చేసి అమ్మకాలు చేస్తూ న్నారు.. అంతే కాకుండా అదే బియ్యము లో అక్రమంగా ప్లాస్టిక్ బియ్యాన్ని కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి..నిజానికి మనము తినే అన్నం లో ప్లాస్టిక్ తింటున్నారా.. కల్తీ బియ్యాన్ని 2 నిమిషాల్లో ఇలా కనిపెట్టండి.. మన దేశంలో మూడు పూటలా అన్నం తినేవాళ్లు ఎంతో మంది ఉన్నారు. ఎన్ని తిన్నా.. అన్నం లేకపోతే కడుపు వెలితిగానే ఉంటుంది. అయితే మీరు తినే అన్నం ఎంత వరకు సేఫ్.. మార్కెట్లో లాభాల కోసం బియ్యంలో ప్లాస్టిక్ బియ్యాన్ని కలుపుతున్నారనే వాదనలు ఉన్నాయి. మరి మనం తినే బియ్యం అసలైనదేనా కాదా అని కేవలం రెండు నిమిషాల్లో ఇంట్లోనే తెలుసుకోవచ్చు.మన తెలుగు రాష్ట్రాల్లో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అనే తేడా లేకుండా ప్రతిరోజూ మూడు పూటలా అన్నం తినడానికే మెజారిటీ ప్రజలు ఇష్టపడుతుంటారు. అయితే ప్రస్తుతం మార్కెట్లో దొరికే బియ్యం ఎంతవరకు సురక్షితం? మనం నమ్మి కొంటున్న ఆ బియ్యంలో లాభాల కోసం ప్లాస్టిక్ బియ్యాన్ని కలుపుతున్నారనే వార్తలు ఈ మధ్యకాలంలో ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. రోజువారీ భోజనంలో ఇలాంటి కల్తీ ప్లాస్టిక్ బియ్యాన్ని తెలియకుండా తినడం వల్ల జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ప్రాణాంతక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి మార్కెట్ నుండి తెచ్చుకున్న బియ్యం అసలైనదేనా లేక కల్తీదా అని ఇంట్లోనే గుర్తించవచ్చు. ఆ చిట్కాలు తెలుసుకోవడం అందరూ పరిశీన చేసి బియ్యాన్ని కొనుగోలు చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# బకాసురా రెస్టారెంట్‌లో చికెన్ మండి తిని నలుగురికి అస్వస్థత..

- ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రెస్టారెంట్ లు.
- ఆహారభద్రత అధికారులు సిజ్ చేసి జరిమానా విధించిన మారని తిరు
- ఒకరు ఆస్పత్రిలో చికిత్స.. మరో ముగ్గురికి వైద్యుల పర్యవేక్షణ లో
- చంద్రంపేటలోని బకాసురా రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుల విజ్ఞప్తి












**రాజన్న సిరిసిల్ల జిల్లా /ప్రజావాణి** గత రోజు బాలాజీ స్వీట్ హౌస్ బల్లి పడి సిజ్ చేసి భారీ జరిమానా విధించిన ఘటన మారకముందే మరో ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.చంద్రంపేట లోని బకాసురా రెస్టారెంట్లో చికెన్ మండి బిర్యానీ తిని నలుగురు అస్వస్థత గురై ఆస్పత్రిలో చెరిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది.

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం

ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామానికి చెందిన చొప్పరి వంశీ, చొప్పరి శ్రీకాంత్, చొప్పరి శ్రావణ్, పలుమారి రవి నలుగురు కలిసి కరీంనగర్ వెళ్లి తిరిగి వస్తుండగా, చంద్రంపేట లోని బకాసురా రెస్టారెంట్‌లో మంగళవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో చికెన్ మండి ఆర్డర్ చేసి భోజనం చేశారు.అయితే మరుసటి రోజు తెల్లవారుజాము 5 గంటల నుంచి నలుగురికీ విరేచనాలు, వాంతులు, తీవ్రమైన కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపించడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరు ఇంటి వద్దే చికిత్స పొందుతుండగా, చొప్పరి వంశీ అనే యువకుడు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరో బాధితుడు కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు సమాచారం.రెస్టారెంట్‌లో అందించిన చికెన్ మండి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న బాధితుడు రవి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన పాత ఆహారాన్ని వడ్డించడం వల్లే ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఉండొచ్చని ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై సంబంధిత ఆహార భద్రత, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, పరీక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన బకాసురా రెస్టారెంట్ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రెస్టారెంట్ పై కఠిన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనిస్థానికులు,బాధితుల కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# "మన ఊరి బడిని మనం కాపాడుకుందాం

- కట్కాపూర్ తల్లిదండ్రుల తీర్మానం



**రాయికల్, జూలై 15(ప్రజావాణి):** రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ ఊరిలోని బాలబాలికలు గ్రామంలోని పాఠశాలలోనే చదవాలని తీర్మానించారు. ప్రైవేట్ పాఠశాలల వాహనాలను గ్రామంలోకి అనుమతించబోమని కూడా తీర్మానం చేశారు. "మన ఊరి బడిని మనం కాపాడుకోవాలి" అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడాల పూర్ణిమ–తిరుపతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో అవగాహన సదస్సు

- ఉప్పల్ ఎమ్ ఆర్ ఓ పూల్ సింగ్ చౌహన్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించేందుకు గురువారం ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహన్ తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు విధానం, బీఎల్ఓలు మరియు బీఎల్ఏల బాధ్యతలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించనున్నారు.ఉప్పల్ పరిధిలోని 362 నుండి 407 వరకు ఉన్న అన్ని పోలింగ్ బూత్‌లకు చెందిన బీఎల్ఓలు, బీఎల్ఏలు, వివిధ రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు, ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన ప్రతినిధులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అవగాహన పెంపొందించుకోవాలని తహసీల్దార్ పూల్ సింగ్ చౌహన్ విజ్ఞప్తి చేశారు.ప్రజలకు పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితాను అందించాలనే లక్ష్యంతో ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. అలాగే బీఎల్ఓలు, బీఎల్ఏలు తమ పరిధిలోని ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావాలంటే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, ఈ అవగాహన సదస్సు అందుకు ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

- పశువైద్యాధికారి రాజ్ కుమార్ పర్యవేక్షణ లో గోవు ప్రసవం ఇట్టి



**జమ్మికుంట జూలై 15 ( ప్రజావాణి)** జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఆధ్వర్యంలో పశువైద్యాధికారి రాజ్ కుమార్ పర్యవేక్షణ లో గోవు ప్రసవం ఇట్టి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ముఖ్య గమనిక జమ్మికుంట పట్టణంలోని కొంతమంది గోవుల యజమానులు తమ ఆవులను రోడ్లపై వదిలివేస్తుండటంతో రోడ్లపైనే ప్రసవాలు జరగడం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి.ఇప్పటివరకు జమ్మికుంట మున్సిపాలిటీ పశుసంవర్ధక శాఖ వెటర్నరీ వైద్యుల ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమంలో భాగంగా రోడ్లపై ఉన్న నాలుగు గోవులకు సురక్షితంగా ప్రసవాలు నిర్వహించడం జరిగింది. ఇలాంటి పరిస్థితులు ఎంతో బాధాకరమైనవి.అందువల్ల గోవుల యజమానులందరూ 7 రోజులలోపు తమ ఆవులను తప్పనిసరిగా తీసుకెళ్లి సంరక్షించుకోవాలని ఆదేశించడమైనది లేనిపక్షంలో రోడ్లపై గోవులను వదిలివేసే యజమానులపై మున్సిపల్ చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు కూడా విధించబడతాయి తెలిపారు

# వర్షాల కోసం కట్టమైసమ్మను వేడుకున్న రైతులు



**మంథని నియోజకవర్గం జూలై, 15, ప్రజావాణి:** వర్షాభావంతో పంటలు ఎండిపోతుండటంతో మంథని మునిసిపాలిటీ పరిధిలోని గంగాపురి రైతులు రెడ్డి చెరువు కట్టమైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. వానలు కురవక నారుమళ్లు ఎండిపోతుండగా, పత్తి పంటలు కూడా వాడిపోతున్నాయి. ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి పంటలు కాపాడాలని దేవతను ప్రార్థించారు.

# తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి నియామకం



**మన సమగ్ర ప్రజావాణి జులై 15సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాటం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, సంగారెడ్డి నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.ఈ నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కేజీ వీల్స్ ట్రాక్టర్ల రాకపోకలకు ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 15, ప్రజావాణి:** మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో బుధవారం ఎస్సారెస్పీ కాలువ రోడ్డును కేజీ వీల్స్ ట్రాక్టర్ల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. నూతనంగా నిర్మించిన డాంబర్ రోడ్డుపై కేజీ వీల్స్ వాహనాలు వెళ్లకుండా సర్పంచ్ సూచన మేరకు, ప్రత్యామ్నాయ మార్గంగా ఎస్సారెస్పీ కాలువ రోడ్డును వినియోగించేందుకు రోడ్డును శుభ్రపరిచారు. సబ్‌స్టేషన్‌కు ఇరువైపులా రోడ్డును శుభ్రం చేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు కూడా పాల్గొని తమ వంతు సహకారం అందించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# మామిడాల అశోక్ కుమార్ సహకార సంఘానికి చేసిన సేవలు చిరస్మరణీయం

- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 15, ప్రజావాణి:** పీఏసిఎస్ కార్యదర్శి కీ.శే.మామిడాల అశోక్ కుమార్ సహకార సంఘానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని తిరుమల్ నగర్‌లో నిర్వహించిన పీఏసిఎస్ కార్యదర్శి కీ.శే. మామిడాల అశోక్ కుమార్ తొమ్మిదవ రోజు కార్యక్రమానికి మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,సంఘ డైరెక్టర్లు రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, దేవళ్ళ విజయ్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు హాజరై, అశోక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, మామిడాల అశోక్ కుమార్ సహకార సంఘ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, వారి సేవలు సహకార రంగానికి ఎల్లప్పుడూ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. వారి అకాల మరణం సహకార రంగానికి తీరని లోటని పేర్కొంటూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్ లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం





**రాయికల్; జూలై 15(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్ నందు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణ, ఆట స్థలంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. అలాగే పూల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూదరి నరశయ్య మాట్లాడుతూ, ప్రతి వారం పాఠశాల యందు స్కౌట్ విద్యార్థుల సహకారంతో పాఠశాల ఆవరణ, ఆట స్థలం పరిశుభ్రంగా ఉండేటట్లు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ శ్రీలత, స్కౌట్ మాస్టర్ కిషోర్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రంగాపురంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**నల్లబెల్లి, జూలై 15 ప్రజావాణి :** నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కొలుగూరి సరోజనకు రూ.30 వేలు, దూలపల్లి రవికి రూ.15 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్య సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ఆగస్టు 3 వరకు గడువు పొడిగింపు

- ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్టీఐ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి సురేందర్ విజ్ఞప్తి



**జమ్మికుంట జులై 15 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితాల సవరణ కోసం ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్ కార్యక్రమ గడువు పొడిగింపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి సురేందర్ కోరారు ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారురాష్ట్రంలో ఓటరు జాబితా సవరణ కోసం ముందుగా నిర్ణయించిన గడువు ఈ నెల 24వ తేదీతో ముగియాల్సి ఉండగా కేంద్ర ఎన్నికల సంఘం దీనిని ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించిందని ఆయన తెలిపారు ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అధికారిక ఉత్తర్వులు అందాయని స్పష్టం చేశారుప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెరిగిన ఈ సమయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సురేందర్ కోరారు ఇంకా ఓటరుగా నమోదు కాని యువత అర్హులైన పౌరులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు ఓటరు జాబితాలో పేర్లు చిరునామా తదితర వివరాల్లో మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఈ పొడిగించిన సమయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు కాగా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును ఈ నెల 24 వరకు పొడిగించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగాగుర్తుచేశారుప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని మిట్టపల్లి సురేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# అత్యాచారాలు హత్యలు చేసిన వారిని నడిరోడ్డు పైన ఉరితీయాలని స్వేరోస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

- పి ఓ సిఎస్ఓనిందితులను నడి రోడ్డు పై ఉరితీయాలి
- అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం
- ఆకినపల్లి శిరీష ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన కార్యక్రమం
- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ప్రజాసంఘాల నాయకులు
- మున్సిపల్ కౌన్సిలర్ గందె శ్రీనివాస్ రాధిక
- మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు
- కే డి డి సి బ్యాంకు వైస్ చైర్మన్ పొంగలి రమేష్








**జమ్మికుంట జూలై 15 ( ప్రజావాణి)** 9 నెలల పసికందు మొదలుకొని పండు ముసలివరకు ఆడపిల్లలుమహిళలపై నిరంతరం జరుగుతున్న అత్యాచారాలుహత్యలు చేసిన వారిని నడిరోడ్డు పైన ఉరితీయాలని స్వేరోస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేయడం జరిగిందిఈ కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది అదేవిధంగా బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ నాయకులు పెద్ద మొత్తంలో సంఘీభావం తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమానికి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ప్రజాసంఘాల నాయకులు బిసి సిటిజన్ ఫోరం ప్రెసిడెంట్ అయిన జనార్ధన్ జేఏసీ ప్రెసిడెంట్ సందెల వెంకన్నడిసి జేఏసీ సెక్రెటరీ చిలకమారి శ్రీనివాస్ హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గందె శ్రీనివాస్ రాధిక మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కే డి డి సి బ్యాంకు వైస్ చైర్మన్ పొంగలి రమేష్ ప్రజాసంఘాల నాయకులు ఇప్పకాయల సాగర్ స్వేరో సీనియర్ నాయకులుగడప రాజుమేకల రవీందర్.దేవసాని ప్రియదర్శిని ప్రవీణ్,క్రాంతి,సొల్లు బాబు శోభ ఎండి బాబర్ ,ఎండి ఫరీదా మరియు వాగ్దేవి, ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# క్యాబినెట్ హోదా కలిగిన పోచారం, కాసులకు ఈ ప్రాంత రైతుల బాధలు పెట్టావా?

- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.
- నిజాంసాగర్ ఆయకట్టు రైతుల సాగు నీటిపై పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టత ఇవ్వాలి.
- నియోజకవర్గ పరిశీలకులు తోట ఆగన్న.
- కోటగిరిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతు మహాధర్నా.





**కోటగిరి/ప్రజావాణి:-** క్యాబినెట్ హోదా కలిగిన పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజుకు ఈ ప్రాంత రైతుల బాధలు పట్టవా అని మాజీ ఎమ్మెల్యే ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు.నిజాంసాగర్ ఆయకట్టు రైతుల సాగునీటి విషయమై పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ పరిశీలకులు తోట ఆగన్న అన్నారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాన్సువాడ నియోజకవర్గ రైతు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ తోట ఆగన్న,పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టవని.కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ అని హెగ్దేవ చేశారు.ఏ రాష్ట్రంలో లేని ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి కాళేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో రూపొందించారని. అలాంటి బృహత్తర ప్రాజెక్టును సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలో కరువు పరిస్థితులను ప్రారదోలచ్చని అన్నారు.ఎల్నినో ప్రభావం చేత రాష్ట్రం లో వరి పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టు ప్రశ్నించగా దానికి బదులుగా సీఎం రేవంత్ రెడ్డి రక్తంతో పంటలు పండించాలని అనడం సిగ్గుచేటన్నారు.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.అట్టి వాక్యాలను బీఆర్ఎస్ సోషల్ మీడియా వాళ్లు సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేస్తే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వారిపై కేసులు పెట్టిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ రాష్ట్రంలో అసలు పోలీస్ వ్యవస్థ ఉందా ఉంటే ఎవరికోసం పని చేస్తుంది అని ప్రశ్నించారు.వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద కనిష్ట స్థాయిలో నీటిని నిల్వ చేసి కన్నేపల్లి పంప్ హౌస్ ద్వారా నీళ్లను ఎత్తి రాష్ట్ర రైతాంగానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రైతే రాజుగా పాలన కొనసాగిందని పేర్కొన్నారు.మూడు పిల్లర్లు కుంగితే కాళేశ్వరం మొత్తమే కూలిపోయిందనీ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాటిమాటికి గ్లోబల్ ప్రచారం చేయడం సిగ్గుచేటనీ మండిపడ్డారు.ఈ ప్రాంత ఆయకట్టు పంటల విషయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి తన స్పష్టతను తెలుపాలని డిమాండ్ చేశారు.ఈ రైతు మహా ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు,రైతు బంధు మాజీ జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి,బాన్సు వాడ మాజీ జడ్పీటీసీ నార్ల రత్నకుమార్,మాజీ ఎంపీపీలు వల్లేపల్లి సునీత శ్రీనివాస్, మోరే సులోచన కిషన్,బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ, చందూర్ సర్పంచ్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తేల్ల రవి కుమార్,సూదం నవీన్,దాస్, ఏజాజ్, సమీర్,బాన్సువాడ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు,రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వాళ్ళు చేస్తున్న రైతు ధర్నా బూటకపు ధర్నా

- కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షాన నిలబడే పార్టీ.
- ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలను కాపాడే ఏకైక నాయకులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.
- కోటగిరిలో ఉమ్మడి వర్ని,కోటగిరి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ప్రెస్ మీట్.



**కోటగిరి/ప్రజాపక్షం:-** బీఆర్ఎస్ వాళ్లు చేస్తున్న రైతు మహా ధర్నా భూటకపు ధర్నా అని.వారి రాజకీయ స్వప్రయోజనాల కోసమే ఈ ధర్నాలు చేస్తున్నారని.పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో రైతుల కోసం వారు చేసిందేమీ లేదని ఉమ్మడి కోటగిరి,వర్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు బీఆర్ఎస్ నాయకులపై మండి పడ్డారు.బుధవారం కోటగిరి మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్మీట్లో ఉమ్మడి కోటగిరి,వర్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్పటినుండి ఈ ప్రాంత రైతులను ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో పనిచేస్తుందనీ అన్నారు.అందుకు అనుగుణంగా పోచారం శ్రీనివాస్ రెడ్డినీ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహా దారులుగా అలాగే కాసుల బాలరాజును రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్గా నియమించు కొని ఈ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకై వారి సేవలను వినియోగించుకొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జాకోరాకు వచ్చిన సందర్భంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రివర్యుల తో చర్చలు జరిపి ఈ ప్రాంత రైతాంగానికి అవసరమయ్యే నీటిని గురించి చర్చించారనే విషయాన్ని స్పష్టం చేశారు.ఎల్నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు వేసిన పంటలను ఏవిధంగా సంరక్షించుకోవాలో అనే ఆలోచనలో భాగంగా ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి,మంత్రులకు, శివం కమిటీ, ఉన్నతాధికారులకు పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజు ప్రతినిత్యం చర్చలు జరుపుతున్నారనే విషయాన్ని వెల్లడించారు.పోచారం యొక్క పనితనం,కమిట్మెంట్కు అనుగుణంగా ఆనాడు బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ లక్ష్మీ పుత్రుడు అని బిరుదు ఇచ్చారనే విషయాన్ని గుర్తు చేశారు.బాన్సువాడ నియోజకవర్గం అణువణువు తెలిసిన మహా నాయకులు ఈ ప్రాంత రైతులకు ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో ఏ సమయంలో నీళ్లను విడుదల చేయాలో అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించే మహా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు.ఈ నెల చివరి వారంలో లేదా ఆగస్టు మొదటి వారంలో నిజాంసాగర్ ఆయ కట్టు రైతాంగానికి నీళ్లను వదిలి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు.దేశంలో రాష్ట్రంలో ఎల్నినో ప్రభా వం ఉన్నందున వరుణ దేవుడు కనుకరించి వర్షాలు సమృద్ధి గా కురిపించాలని కోరారు.పోచారం పాలిస్తున్న రామరాజ్యంలో కొందరు అల్లకల్లోలం చేయాలని చూస్తున్నారని. రైతులెవ్వరు కూడా వారి మాటలను పట్టించుకోవద్దని ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మహా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు.శాస్త్రవేత్తలు తెలిపిన విషయాలకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటలకు ప్రాతనత ఇవ్వాలన్నారు.ఈ ప్రెస్ మీట్ కార్యక్రమం లో పోతంగల్,కోటగిరి,రుద్రూర్,వర్ని, చందూర్,మోస్రా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్, ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లయ్య పై కేసు నమోదు చేయాలి

- మండల అధ్యక్షుడు కీత వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు







**చిలుకూరు జూలై15:( ప్రజావాణి):** సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కేసు నమోదు చేయాలని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విమర్శించి, అనుచిత వ్యాఖ్యలు చేయడం, కాంగ్రెస్ పార్టీని తీవ్రవాదులతో పోల్చడం లాంటి వ్యాఖ్యలకు నిరసనగా చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిలుకూరు పోలీస్ స్టేషన్లో అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి అన్నారు. ఆయన మాటలను ఖండిస్తూ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు,మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు సోందు మియా, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,జిల్లా,మండల నాయకులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దయ్యే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మాహిపాల్ రెడ్డి



**బెజ్జంకి,జూలై15(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెజ్జంకి మండలంలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల పర్యావరణం, నీటి వనరులు, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని ఆరోపించారు. ఫ్యాక్టరీ మూసివేసే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు కాంగ్రెస్ హయాంలోనే మంజూరయ్యాయని, ఇప్పుడు బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజాక్షేత్రంలో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బయో పవర్ ప్లాంట్ పేరుతో అనుమతులు తీసుకుని అనంతరం ఇథనాల్ పరిశ్రమను ఏర్పాటు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఈ పరిశ్రమ కారణంగా పరిసర గ్రామాల్లో కాలుష్యం పెరిగి ప్రజలు, పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, నీటి వనరులు కలుషితమై చేపల మరణాలు సంభవించాయని పేర్కొన్నారు. గతంలో గ్రామసభల ద్వారా అనుమతులు రద్దు చేయాలని తీర్మానాలు చేసి జిల్లా అధికారులకు సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ భూముల వ్యవహారాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని, బోనగిరి రామచంద్రంకు సంబంధించిన ప్రభుత్వ భూమి అంశంపై కూడా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు కూడా భాగస్వాములు కావాలని, లేకుంటే ప్రజాక్షేత్రంలో అన్ని విషయాలు తేల్చుకుందామని హెచ్చరించారు. ఈ సమావేశంలో లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు విశ్వభారతి ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు సేవా భావంతో ముందుకు సాగాలి సామినేని ఉదయభాను





**జగ్గయ్యపేట జులై 15 మన ప్రజావాణి**లాంప్ లైటింగ్ సెర్మని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను,మమతా మెడికల్ కాలేజ్ ఖమ్మం ప్రిన్సిపల్ డాక్టర్ బి .అనురాధ , విజయవాడ బెస్ట్ హాస్పిటల్ చైర్మన్ కే .సంతోష్ కృష్ణ , కే .ఎం. ఆర్ యూనివర్సిటీ హాస్పిటల్ నందిగామ చైర్మన్ డాక్టర్ బి .మహేంద్ర పాల్గొన్నారు. మరియు జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సెక్రటరీ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ , విశ్వ భారతి డిగ్రీ కాలేజీ యాజమాన్యం తిరుపతి రావు , నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులకు క్యాపింగ్ సెర్మని ఘనంగా జరిగింది అతిథులు మాట్లాడుతూ తక్కువ సమయంలో విద్యార్థులకు ఉద్యోగం లభించే కోర్సులను మన జగ్గయ్యపేట వంటి వెనుకబడిన ప్రాంత విద్యార్థులకు అందుబాటులో తెచ్చినందుకు కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. అంతేకాక విద్యార్థులను ఈ కోర్సులు చేసేటప్పుడు మనసు పెట్టి చేయాలని, మార్కుల కోసం చదవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం కే. పద్మ, శేఖర్ కే.దిలీప్ కుమార్ కే. జ్యోతి డాక్టర్ వి. రాధాభాయ్ కాలేజీ అధ్యాపకులు విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

# త్వరలో ఖమ్మం రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..?


- భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సిపి
- గోద్రెజ్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభానికి రంగం సిద్ధం




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామపంచాయతీ పరిధిలో గోద్రెజ్ సంస్థ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రానున్నట్లు సమాచారం. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ సి పి లు హెలిపాడ్ బందోబస్తు సభా ప్రాంగణం ఇతర సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రారంభోత్సవానికి రైతులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉండడంతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. విద్యుత్ వైద్య ఆరోగ్య శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి మధిర నియోజకవర్గం లో పర్యటించి 9000 కోట్ల రూపాయలు రైతుల పెట్టుబడి సహాయాన్ని అందించిన కొద్ది రోజుల్లో మళ్ళీ సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటన దాదాపు ఖరారు కావడంతో కాంగ్రెస్ శ్రేణులు నూతనోత్సాహం తో భారీగా కార్యకర్తలను రైతులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

# ఎస్ ఐ ఆర్ నమోదు పారాలను ఓటర్లకు చేరవేయడంలో అధికారులు నిర్లక్ష్యం

- సోషల్ మీడియాలో వాట్స్అప్ గ్రూప్ లలో ప్రచారానికి మాత్రమే పరిమితం
- అధిక సంఖ్యలో ఉన్న ఓటర్ వార్డులలో ఒకరిద్దరూ బిఎల్ఓ లకు మాత్రమే బాధ్యతలు
- ఓటర్ జాబితా ఎస్ఐఆర్ ఫామ్స్ ను ప్రజల్లోకి తీసుకువెళ్లని రాజకీయ పార్టీలు
- ఓటర్ జాబితా సవరణ ద్వారా ఎవరికి నష్టం ఎవరికి లాభం



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**గ్రామ క్షేత్రస్థాయిలో ప్రజలను కొందరు రాజకీయ పార్టీ నాయకులు ఎస్ఐఆర్ ఫామ్స్ పేరు తో భయ భ్రాంతు లకు గురి చేయడం తమకు అనుగుణంగా ఉన్నవారికి మాత్రమే సమాచారాన్ని చేరవేస్తున్నారు ఎక్కడో దూర ప్రాంతాలలో తమ జీవనాధారం కోసం పొట్ట చేత పట్టుకొని వెళ్లిన ఓటర్ల పై నిర్లక్ష్యం కొందరు బిఎల్ఓ లకు వచ్చిన తమ వార్డ్ గ్రామ పరిధిలోని ఓటర్ సవరణ జాబితా ఎస్ఐఆర్ ఫామ్స్ అధిక మొత్తంలో ఉండడంతో తాము గుర్తించిన వారికి మాత్రమే అందించగలుగుతున్నాం మిగతా కొత్త ఓటర్లు లను గుర్తించడానికి రాజకీయ పార్టీల్లోని నాయకులు ఎవరు కుడా అధిక మొత్తంలో సహకరించడం లేదని ఓటర్లు కూడా తమ ఓటర్ జాబితా ఎస్ఐఆర్ పారాల కోసం తమను సంప్రదించడం లేదని అందుకు కారణం ఓటు హక్కు ఇక్కడ ఎక్కడో తమ బ్రతుకుతెరువు కోసం జీవనం సాగిస్తున్నారని వారికి సమాచారం చేరవేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇందుకు కారణం కేవలం ఒకరు లేక ఇద్దరిని మాత్రమే బిఎల్ఓ లను ఏర్పాటు చేయడంతో అందరికి పారాలను అందించలేక పోతున్నామని వాపోతున్నారు ఓటర్ జాబితా సవరణ పూర్తిస్థాయిలో అమలు కావాలంటే ఇంటింటి సర్వే నిర్వహించి అధిక మొత్తంలో బిఎల్ ఓ లను ఏర్పాటు చేసి ప్రతి వార్డ్ కు బూతులు ఏర్పాటు చేసి ఓటర్ మహాశయులను అవగాహన పరుస్తూ తమ నమోదు పారాలపై వివరాలను సేకరించే విధంగా కృషి చేయాలని గ్రామస్థాయిలో పట్టణస్థాయిలోని ప్రజలు కోరుకుంటున్నారు

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పల్లె దావకానకు నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసిస్మెంట్ టీం జాతీయ స్థాయి గుర్తింపు



- డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ ప్రభుదాస్ హుజురాబాద్ డివిజన్



**జమ్మికుంట జూలై 15 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాచనపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (పల్లె దావకాన)కు నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసిస్మెంట్ టీం జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నాణ్యత ప్రమాణాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాచనపల్లి ఆయుష్య ఆరోగ్య మందిరంలో ఏమేమి ఉన్నాయి మనం ఇచ్చిన మందులు సర్వీసెస్ గురించివీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారని జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ ఇస్తారని తెలుపుతూ డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ ప్రభుదాస్ హుజురాబాద్ డివిజన్ లో ఉన్న అన్ని సబ్ సెంటర్లో జాతీయస్థాయి గుర్తింపు రావాలని కృషి చేస్తున్నట్లుగా నేషనల్ టీం వారు తెలిపారు అనిఈ కార్యక్రమంలో నేషనల్ టీం ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి అస్సేసర్స్ డాక్టర్ జయేశ్,డాక్టర్ లక్ష్మి, క్వాలిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సన జవేరియా డాక్టర్ కార్తీక్ డాక్టర్ మహోన్నత పటేల్ సి హెచ్ ఓ దిలీప్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం డిపిఓ స్వామిడిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ క్వాలిటీ నోడల్ అసిస్టెంట్ నాగరాజు క్వాలిటీ యూనిట్ అఖిల్ సూపర్వైజర్ సదానందం ఏఎన్ఎంలు సావిత్రి, శ్యామల హెల్త్ అసిస్టెంట్ నరేందర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి -- ఆలయ అభివృద్ధికి రూ.20.000/- ఇరువై వేల రూపాయలు విరాళం





**ప్రజావాణి,జులై 15:**సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి గారు భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి ముదిరాజ్ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు తన వంతు సహాయంగా రూ. 20,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వంగ రాజేశ్వర్ రెడ్డి గారు తెలిపారు ఆలయ అభివృద్ధికి విరాళం అందించినందుకు ముదిరాజ్ సంఘం ,ఆలయ కమిటీ సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,ముదిరాజ్ సంఘం సభ్యులు,పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్, ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లయ్య పై కేసు నమోదు చేయాలి

- మండల అధ్యక్షుడు కీత వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు



**చిలుకూరు జూలై15:( ప్రజావాణి):**సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కేసు నమోదు చేయాలని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విమర్శించి,అనుచిత వ్యాఖ్యలు చేయడం, కాంగ్రెస్ పార్టీని తీవ్రవాదులతో పోల్చడం లాంటి వ్యాఖ్యలకు నిరసనగా చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిలుకూరు పోలీస్ స్టేషన్లో అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి అన్నారు. ఆయన మాటలను ఖండిస్తూ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు,మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు సోందు మియా, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,జిల్లా,మండల నాయకులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌కు గురైన బాధితుడిని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**ప్రజావాణి జులై 15 :**సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన బక్క స్వామి కరెంట్ షాక్‌కు గురైన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వెంటనే వారి నివాసానికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తక్షణ సహాయంగా రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు. బాధితుడికి అవసరమైన వైద్య చికిత్స అందేలా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వంగ రాజేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.


# ఘనంగా వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు జన్మదిన వేడుకలు






**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 15**వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక ఎం.ఎస్. చారిటబుల్ ట్రస్ట్ భవనంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహిస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే సేవాభావంతో ప్రజలకు చేరువైన మిద్దింటి కిషోర్ బాబు రాజకీయాల్లో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని, ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైసీపీ నియోజకవర్గ ఎస్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనుప్రియ రాజేష్, యువ నాయకులు శ్రీరాం, అరుణ్ కుమార్, రాము, జీఆర్ఎస్ రమణ, పాల గంగిరెడ్డి, జైచంద్ర ప్రసాద్, హరి, రెడ్డప్పతో పాటు అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మిద్దింటి కిషోర్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని మృత్యుంజయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**మన ప్రజావాణి చౌడేపల్లి జూలై 15** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని స్థానిక శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మృత్యుంజయ స్వామి అనుగ్రహంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా ప్రజాసేవలో పాల్గొనాలని ప్రార్థిస్తూ ఆలయంలో మహా మృత్యుంజయ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల నాయకులు చరణ్, మురళి, లీలా కుమార్ మాట్లాడుతూ మృత్యుంజయ స్వామి కటాక్షంతో పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని, దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక పూజల్లో జనసేన పార్టీ నాయకులు నరేష్, నాగార్జున, జావిద్, సురేష్ తదితరులు పాల్గొని పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేశారు.

# చికిత్స కోసం రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత



**మంథని నియోజక వర్గం ప్రతినిధి, జూలై 15, ప్రజావాణి:**మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల రాజ పోచయ్య అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, సీఎం రిలీఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు.మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి అందజేశారు. ఈ సందర్భంగా తమ చికిత్సకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు గారికి చిట్యాల రాజ పోచయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో మొలుగు శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి - - రూ.5,000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం



అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందేలా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కోరారుసిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన మొలుగు శంకర్ కుటుంబాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, మొలుగు శంకర్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుల్లూరు గ్రామ ఉప సర్పంచ్ ఒగ్గు రాజేష్ గారు ఫస్ట్ వార్డ్ మెంబర్ పూజా ప్రవీణ్ గారు నాలుగో వార్డ్ మెంబర్ కరే లక్ష్మీ శ్రీను ఐదవ వార్డ్ మెంబర్ ఉడత సునీత వైకుంఠం గారు 8వ వార్డ్ మెంబర్ యాదగిరి గారు ఒగ్గు మురళి గారు మరియు వి.ఆర్.ఆర్. టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా జానకినగర్ వాసి



**చిలుకూరు జూలై 15(ప్రజావాణి):** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జానకి నగర్ తండాకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్, సీనియర్ అధ్యాపకులు ఆచార్య భట్టు రమేష్ ప్రతిష్టాత్మక తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా నియమితుల య్యారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రాణా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన బుధవారం హైదరాబాద్ లోని అకాడమీ కార్యాలయంలో విధుల్లో చేరారు. తెలుగు భాషా పరిరక్షణ, పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక భూమిక పోషించే తెలుగు అకాడమీ సారథ్య బాధ్యతలను ఆచార్య భట్టు రమేష్ కు అప్పగించడంపట్ల చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణతో పాటు గ్రామస్తులు, యువకులు,గిరిజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.?ఈ సందర్భంగా ఆచార్య భట్టు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా తెలుగు భాషా వికాసానికి, పాఠ్యపుస్తకాల ప్రచురణకు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## తాళ్లపల్లి గ్రామంలో వర్షాల కోసం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



**ప్రజావాణి / ఇల్లంతకుంట**ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఈరోజు మంచి వర్షాలు కురవాలని కోరుతూ గ్రామ ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో నీళ్లు పోసి వర్ష దేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమం సర్పంచ్ సింగిరెడ్డి రచన, రాం సార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామానికి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, రైతులకు అనుకూలంగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుడి కుమారుడు గ్రూప్ 1 సాధించడం గర్వకారణం

- ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ



**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 15**సింగరేణి కార్మికులు కష్టపడి పని చేస్తూనే, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి, ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సింగరేణి కార్మికుల కుమారుడు గ్రూప్ 1 సాధించడం గర్వకారణమని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ఏరియాలోని కేకే ఓసిపి లో కన్వేయర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న డి రవీందర్ కుమారుడు డి ప్రవీణ్ కుమార్ ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిసిపి) గా ఎంపిక కాగా పెద్దపల్లిలో డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించనున్న ప్రవీణ్ కుమార్ ను, ఆయన తండ్రి రవీందర్ ను బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, ఒక సాధారణ సింగరేణి కార్మికుడైన రవీందర్ తన కుమారుడిని ఉన్నత చదువులు చదివించి, ఇంతటి ఉన్నత స్థాయికి చేర్చడం అభినందనీయమన్నారు. డీఎస్పీ గా ఎంపికైన ప్రవీణ్ కుమార్ తన వృత్తి జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ?సింగరేణి కార్మికులందరూ గనుల్లో రక్షణ సూత్రాలు పాటిస్తూ, సురక్షితంగా విధులు నిర్వహించాలని, తమ కుటుంబాలకు అండగా ఉంటూ, పిల్లల భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.

# డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి మరో అడుగు

- వైఎం తండాలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వ్యతిరేక కమిటీ ఏర్పాటు
- జీవో 641 రద్దు వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం
- కమిటీ అధ్యక్షుడిగా మిట్టు నాయక్
- ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్
- ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్







**షాద్ నగర్ ప్రజావాణి జులై 15 :**సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఉద్యమానికి మరో బలమైన ఊతం లభించింది. వైఎం తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ప్రకటించారు. సలహాదారులుగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, మేకగూడ సర్పంచ్ రామావత్ రాజు నాయక్‌ను నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా మీట్టు నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్, ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్, కార్యదర్శులుగా ఎల్. గోపాల్ నాయక్, సిద్ధాపూర్ సర్పంచ్ బసు నాయక్, రెడ్యా నాయక్, బాబురాజ్ నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, పి. రమేష్ నాయక్, ఉపసర్పంచ్ వి. రాందాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లను నియమించారు. ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సమంజసం కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును పూర్తిగా రద్దు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కమిటీ నాయకులు స్పష్టం చేశారు..

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

- ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించాలి
- సమాచార్ భవన్ ఎదుట నిరసన లో టిడబ్ల్యూజెయఫ్ డిమాండ్ ధర్నా సక్సెస్
- వందలాదిగా తరలివచ్చిన జర్నలిస్టులు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెయఫ్) డిమాండ్ చేసింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. నిత్యం అష్ట, కష్టాలను అనుభవిస్తున్న పాత్రికేయుల ఇబ్బందులను మానవతా దృక్పథంతో అర్థంచేసుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లోని సమాచార శాఖ కమిషనరేట్ ఎదుట జరిగిన ధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వందలాది మంది జర్నలిస్టులు హాజరై తమ సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు పట్టుకొని పెద్దపెట్టున నినాదాలు చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఉచిత ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అక్రిడిటేషన్ కార్డుల జారీ లో పక్షపాతం చూపుతున్నారని ఫెడరేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ల పేర విభజన రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చెల్లదని స్పష్టం చేసారు. మీడియా అకాడమీ జర్నలిస్టులు అందరి తరపున బాధ్యత తీసుకోవాలని సూచించారు. వివక్షకు తావులేకుండా... మీడియా అకాడమీ శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు. స్టేట్ లెవెల్ అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో దరఖాస్తులు తిరస్కరించి తరువాత తమకు నచ్చిన వారికే కార్డులు ఇవ్వడాన్నీ ఫెడరేషన్ తప్పు పట్టింది. ప్రజా స్వామ్య వ్యవస్థలో నియంతృత్వం చెల్లదని హెచ్చరించింది. ధర్నాకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ ల్లో అనధికారికంగా నియమించిన వారిని తొలగించాలనీ, ఈ విషయం పై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పదవుల్లో ఉన్న పెద్దమనుషులు మీడియా కు, ప్రభుత్వానికి గుర్తింపు వచ్చేలా వ్యవహరించాలి కానీ, బద్నాం చేసేలా నడుచుకోవద్దాని ఫెడరేషన్ హితవు పలికింది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టుగా ఫ్యూచర్ సిటీ లో ఇండ్ల స్థలాల ప్రక్రియ ను ప్రారంభించాలనీ, క్యాబినెట్ సబ్ కమిటీకి తగిన ఆదేశాలివ్వాలని ముఖ్యమంత్రిని ఫెడరేషన్ నాయకులు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఉచితంగా ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు పాసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే పాసుల పునరుద్ధరణకు సంబంధించి కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలనీ, ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని కోరారు. నిరసన కార్యక్రమానికి పలు జిల్లాల నుంచి జర్నలిస్టులు హాజరయ్యారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, బి రాజశేఖర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం సరికాదనీ,ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారుడీజే ఎఫ్ టి ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ, డెస్క్ జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో అక్రిసిటేషన్లు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యక్షులు గుడిగ రఘు, కార్యదర్శులు చంద్రశేఖర్, గంద్ర నవీన్, మాణిక్ ప్రభు, సలీమా, నిరంజన్, వెంకటేష్, దామోదర్, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, శ్రీనివాస రెడ్డి, నాయకులు దువ్వా సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్ గౌడ్, రవి నాయక్, నాయకులు హరి ప్రసాద్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఐ రాంబాబు, బి రాంబాబు,నాగర్ కర్నూల్ కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు రాంచందర్, వనపర్తి అధ్యక్షుడు రాము, నాయకులు జ్ఞానేశ్వర్, జోగులాంబ గద్వాల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జాన్, నాయకులు రంగముని, ఫెడరేషన్ నాయకులు శశికళ, విజయ, మణిమాల. రాణి, రేనయ్య, భాస్కర్, జే ఎన్ జే నాయకులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయండి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం అంజనపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ ప్రాంగణం, సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, పనిచేసి ప్రతి ఏర్పాటును ముందస్తుగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.సభా ప్రాంగణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను శాస్త్రీయంగా రూపొందించాలని, వీఐపీలు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, మీడియా ప్రతినిధులు, ప్రజల కోసం ప్రత్యేక మార్గాలు, ప్రత్యేక కూర్చునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బ్యారికేడింగ్, సూచిక బోర్డులు, తగినంత వెలుతురు, తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు శాఖకు సూచిస్తూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా బహుస్థాయి భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వీఐపీ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు ప్రయాణ మార్గాలను ముందుగానే పూర్తిస్థాయిలో పరిశీలించి, రహదారుల మరమ్మతులు, శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసి, ప్రజలకు ముందస్తుగా సమాచారం అందజేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్సులు, వైద్య బృందాలు, అత్యవసర చికిత్సా కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఫైర్ టెండర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వ్యర్థాల తొలగింపు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం రాష్ట్రంలో పామాయిల్ సాగు అభివృద్ధికి ప్రోత్సాహకరంగా నిలుస్తుందని ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మార్కెటింగ్, ప్రాసెసింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. అందుకు తగిన విధంగా రైతుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.సభా ప్రాంగణంలోని ప్రతి విభాగాన్ని సంబంధిత శాఖల అధికారులు స్వయంగా పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి, అప్పగించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, రవాణా, మున్సిపల్, వ్యవసాయ, ఉద్యాన, పరిశ్రమల శాఖల అధికారులు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో దారి తప్పిన అమృత్ భారత్...?

- ఐవో డబ్ల్యూ అధికారుల తీరు వలన అస్తవ్యస్తం...?
- పరిధి మాత్రం విజయవాడ నుండి మధిర వరకు...!
- కోట్లాది రూపాయల నిధులు మంజూరు కానీ... మధిర స్టేషన్లో నీటికి కటకట...?
- క్షేత్రస్థాయిలో పరిశీలించారట.. బాధ్యతలు తీసుకోలేదు అంటున్న జె ఈ
- వివరాలు ప్రెస్ కు వెల్లడించకూడదు అంతా గోప్యం..?
- డివిజనల్ డి..ఈ స్పందించాలి అంటున్న ఐ ఓ డబ్ల్యు ఏ. ఇ
- సంవత్సరం కాలంగా నీటికి ఇబ్బందులు పడుతున్న పట్టించుకోరేందుకు..?
- కాంట్రాక్టర్ అధికారుల తీరుపై మధిర రైల్వే ప్రయాణికుల అసహనం...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...3







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2024 సంవత్సరంలో అమృత్ భారత్ పథకం కింద తెలంగాణలోని మధిర రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం 24. ఐదు కోట్ల నిధులను మంజూరు చేసింది ఈ నిధులతో స్టేషన్లో ప్రయాణికులకు ఆధునిక వసతులు కల్పించాలని సంకల్పంతో మంజూరు చేశారు. ఈ నిధులతో ప్రధానంగా మధిరలో ప్రయాణికుల కోసం వెయిటింగ్ హాల్ మరుగుదొడ్లు పార్కింగ్ ప్రాంతాలను మెరుగుపరచడం ప్లాట్ ఫారం పైకప్పు ( షెల్టర్) ఫ్లోరింగ్ పూర్తి చేసినట్లు సమాచారం. తెలంగాణలో అమృత్ భారత పథకం కింద 40 కి పైగా రైల్వే లైన్లను అప్ గ్రేడ్ చేసేందుకు ప్రణాళికలు తయారుచేసి ఆ మేరకు పూర్తి చేసినట్లు సమాచారం. కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన అమృత్ భారత్ ప్రాజెక్టు కింద మంజూరైన మధిర అభివృద్ధి పనుల్లో ఐఓడబ్ల్యు అధికారుల పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం మూలంగా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నట్లు కొందరు స్థానికులు ప్రయాణికులు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా 2024 సంవత్సరంలో పనులు ప్రారంభించి ఆ ప్రారంభించిన కొన్ని నెలల తర్వాత అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ మంచినీటి పైపులైన్ ధ్వంసం చేయడంతో ప్రయాణికులకు ఉద్యోగులకు సిబ్బందికి నీటి కష్టాలు మొదలైనప్పటికీ డివిజనల్ జోనల్ అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు నిత్యం నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికుల ఫిర్యాదు మేరకు మన ప్రజావాణి తెలుగు దినపత్రిక గత కొన్ని రోజులుగా మధిర రైల్వే స్టేషన్ దుస్థితిపై సమగ్ర వివరాలతో వార్తా కథనాలు అందిస్తున్న సంగతి తెలిసిందే. కాగా గత నెలలో సౌత్ సెంట్రల్ రైల్వే సౌత్ కోస్టల్ జోన్లుగా విభజించడంతో విజయవాడ నుండి మధిర వరకు సౌత్ కోస్టల్ జోన్ లో విలీనం కావడం తో ఐ ఓ డబ్ల్యు అధికారులు డివిజనల్ జోనల్ అధికారులు పెద్దగా పట్టించుకోలేదని ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. కాకా లక్ష రూపాయల మొదలు ఆపై జీతభత్యాలు తీసుకునే అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం నియోజకవర్గంలో సంచలనంగా మారింది. ఈ విషయంపై ఐ ఓ డబ్ల్యు జె ఈ శ్రీనివాస్ రెడ్డిని మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మధిర స్టేషన్లో జరిగే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మరియు మంచినీటి సమస్యపై ప్రశ్నించగా ఇంకా బాధ్యతలు తీసుకోలేదు పత్రికలో వచ్చిన కథనాలకు స్పందనగా నిన్న క్షేత్రస్థాయిలో మధిరవెల్లి పరిశీలించాము. మరో 15 రోజుల్లో అంటే రెండు వారాలలో సమస్యను పరిష్కరిస్తామని చెబుతూ మా పరిధిలో మీడియాతో



మాట్లాడకూడదని ఏ. ఈ తో మాట్లాడాలని నిబంధనలను ఒప్పుకోమని అంటూ తలబద్దారు. ఇదే విషయంపై ఐవో డబ్ల్యూ ఏ ఈ మాట్లాడుతూ నిబంధనలు మేరకు అది డివిజనల్ డి.. ఈ స్థాయి అధికారులు మాత్రమే మీడియాకు వివరాలు అందించాలని సూచించారు. ఇదే విషయంపై ప్రతినిధి రైల్వే స్టేషన్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం దారి తప్పి కాంట్రాక్టు నిర్లక్ష్యం వలన నీటి సమస్య ఎదురయింది అంటూ ప్రశ్నించగా డివిజనల్ స్థాయి అధికారులు మాత్రమే ఆ వివరాలు చెప్పాలి మీరు చెప్పకూడదు అంటూ సమాధానం ఇవ్వటం విశేషం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోని తెలంగాణలో మధిర స్టేషను మౌలిక సదుపాయాలతో ఆధునికరించేందుకు నిర్దేశించిన పథకం అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల దారి తప్పటం తో మధిర పట్టణ ప్రజలు ఉద్యోగులు సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మరికొన్ని సమగ్ర ఆధారాలతో డివిజినల్ స్థాయి అధికారుల వివరణలతో... రేపటి కథనం...3లో వేచి చూడండి...!

# పదోన్నతిపై బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం




**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 15**ఏరియా స్టోర్స్ లో డిజిఎం గా విధులు నిర్వహించి, శ్రీరాంపూర్ ఏరియా ఇంజనీర్ గా పదోన్నతితో బదిలీపై వెళుతున్న ఎస్ సురేష్ కుమార్ బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, ఏరియా ఉన్నతాధికారులు హాజరై, సురేష్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ,సురేష్ కుమార్ ఏరియాలో అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. సురేష్ చక్కటి స్నేహ స్వభావి, మృదు స్వభావం కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. ఏరియా జిఎంగా తాను కొన్ని బాధ్యతాయుతమైన పనులను అప్పగించినప్పుడు,వాటిని సురేష్ ఎంతో సమర్థవంతంగా, చక్కగా నిర్వర్తించారని గుర్తుచేసుకున్నారు. పదోన్నతిపై శ్రీరాంపూర్ ఏరియాకు ఏరియా ఇంజనీర్గా బాధ్యతలు స్వీకరించబోతున్న సురేష్ కుమార్కు హృదయపూర్వక అభినంద నలు తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివెల్ ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, కేకే ఓసీపీ ప్రాజెక్ట్ అధికారి రాంబాబు, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎమ్ బాలాజీ భగవతి జా, అకౌంట్స్ ఏజిఎం ఆర్విఎస్ఆర్కె ప్రసాద్, ఐఈడి డిజిఎం కే కిరణ్ కుమార్, సర్వే డిజిఎం భుక్యా దేశాయ్, పర్సనల్ డిజిఎం సిహెచ్ అశోక్, ఏరియా గనుల, విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**ప్రజావాణి, జులై 15** :సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన పాకాల లక్ష్మీ గారు మరణించిన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే పాకాల లక్ష్మీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# నారు వేళ రైతులకు చీకట్లు.. అయ్యోరుకుంట విద్యుత్ లైన్ మరమ్మతులో నిర్లక్ష్యం



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 15** అడవిదేవులపల్లి మండలంలోని అయ్యోరుకుంట ట్రాన్స్ఫార్మర్ నుంచి రైతుల వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ప్రధాన లైన్ తెగిపోయి నెల రోజులు దాటినా మరమ్మతు పనులు పూర్తి కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వరి నారు పోసే అత్యంత కీలక సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సాగు పనులు అస్తవ్యస్తమయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు పలుమార్లు సంబంధిత లైన్మ్యాన్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, వైరు సమకూర్చాలని సూచించినట్లు రైతులు తెలిపారు. లైన్మ్యాన్ సూచన మేరకు వైరు సమకూర్చినప్పటికీ, మూడు నాలుగు రోజులుగా మరమ్మతు పనులు చేపట్టకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.దీంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ మరింత ఆలస్యమై,సాగు పనులు నిలిచిపోయాయని వాపోతున్నారు.వ్యవసాయ సీజన్లో ఇలాంటి నిర్లక్ష్యం రైతులకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, అయ్యోరుకుంట ట్రాన్స్ఫార్మర్ నుంచి వచ్చే ప్రధాన విద్యుత్ లైన్ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను పునః ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కంఠత్మకూరు 7వ వార్డు సమగ్ర అభివృద్దే లక్ష్యం -- వార్డ్ మెంబర్ బుస్స తిరుపతి



**నడి కూడా జులై 15 ప్రజావాణి** ఏడవ వ వార్డును పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఏడవ వ వార్డు మెంబర్ బుస్సా తిరుపతి తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వార్డులో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, చెత్తను ప్రతిరోజూ క్రమబద్ధంగా సేకరించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదేవిధంగా వార్డులో రహదారులు, కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని వివరించారు. ప్రజల సహకారం, సూచనలతో ఏడవ వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా నిలబెట్టేందుకు నిరంతరం శ్రమిస్తానని తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు పారిశుధ్యాన్ని కాపాడడంలో భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# స్నేహితుడి కుటుంబానికి 'ఎస్ఎస్సి 1995-96' బ్యాచ్ ఆర్థిక సాయం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జులై 15 (ప్రజావాణి):**ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు ఎస్ఎస్సి 1995-96 మిత్రబృందం సభ్యులు. ఇటీవల మరణించిన తమ బ్యాచ్మేట్, కొత్తపేటకు చెందిన కోమటిపల్లి అశోక్ మృతి పట్ల మిత్రబృందం సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపతాన్ని వ్యక్తపరిచారు.బుధవారం అశోక్ నివాసానికి చేరుకున్న స్నేహితులు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా, అశోక్ కుటుంబానికి చేదోడుగా నిలవాలనే సంకల్పంతో మిత్రులంతా కలిసి రూ. 63వేల ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ నగదును అశోక్ కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు."స్నేహితుడిని కోల్పోవడం మా గ్రూప్నకు తీరని లోటని, ఈ క్లిష్ట సమయంలో అశోక్ కుటుంబానికి అండగా నిలవడం మా బాధ్యతని తెలుపుతూ విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు ఎస్. బ్రహ్మానందం, బి. రవీందర్, ఎస్. సంతోష్ కుమార్, టీ. రాజేశం, ఎండి. రఫీక్, కే. గంగాధర్, ఏం. కౌశిక్ కుమార్, సీహెచ్. రాజమౌళి, పి. రవీందర్, జి. నగేష్ తదితరులు పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై మండల స్థాయి సమావేశం






**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 15**ఈరోజు మండల పరిషత్ కార్యాలయం నందు తెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు EGS సిబ్బంది తో సమన్వయ సమావేశం నిర్వహించనైనది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి MPDO హమ్ దాని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రణాళికలపై అధికారులందరూ నివేదిక సిద్ధం చేసుకోవాలని మరియు గ్రామంలో మౌలిక ఏర్పాట్లు చూసుకోవాలని సూచించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ రాగ్యా నాయక్,MPO వీణ.మోసీన్ బిన్ అహ్మద్,కార్యాలయం సూపరింటెండెంట్ బి.వెంకట్ రెడ్డి,APO,మండల స్థాయి, పంచాయతీ కార్యదర్శులు EGSసిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎస్ఐఆర్ షెడ్యూల్ సవరణ.. గడువు ఆగస్టు 3 వరకు పొడిగింపు..

- షాద్ నగర్ ఆర్డిఓ ఎన్ ఆర్ సరిత..



**షాద్ నగర్ ప్రజా వాణి జులై 15:** తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) షెడ్యూల్ను భారత ఎన్నికల సంఘం సవరించిందని షాద్నగర్ ఆర్డీవో ఎన్.ఆర్. సరిత తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం బీఎల్వోలు ఇంటింటి సర్వేను ఆగస్టు 3 వరకు నిర్వహించనున్నారు. ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయగా, అదే రోజు నుంచి సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్లు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. వాటి పరిష్కారం అక్టోబర్ 8 వరకు కొనసాగి, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల సంఘం ఈ సవరించిన షెడ్యూల్ను అధికారులు, రాజకీయ పార్టీలకు తెలియజేయాలని ఆదేశించినట్లు ఆర్డీవో వెల్లడించారు.

# మడికొండ గురుకులంలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






**నడి కూడా జూలై 15 ప్రజావాణి** హనుమకొండ జిల్లా మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలజూనియర్ కళాశాల బాలికలులో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల, కళాశాలలో కొత్తగా ప్రవేశం పొందిన 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు సీనియర్ విద్యార్థినులు, ఉపాధ్యాయ బృందం ఆత్మీయ స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జి. జ్యోతి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, గురుకుల విద్యార్థుల సమగ్ర వికాసమే విద్యాసంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, వినయ విధేయతలు, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. కొత్తగా చేరిన విద్యార్థినులు ఎలాంటి సంకోచం లేకుండా ఉపాధ్యాయులను, సీనియర్ విద్యార్థినులను సంప్రదిస్తూ విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కొత్త విద్యార్థినులు తమను తాము పరిచయం చేసుకుంటూ గురుకులంలో చేరినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీనియర్ విద్యార్థినులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ గురుకుల జీవన విధానం, విద్యా అవకాశాలు, క్రమశిక్షణ గురించి వివరించారు.విద్యార్థినులు నిర్వహించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఉండే ఒత్తిడి తగ్గి, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, వేదికపై మాట్లాడే నైపుణ్యం, పరస్పర సహకార భావం పెంపొందుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.కొత్త, పాత విద్యార్థినుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడి ఐకమత్య భావం బలపడేందుకు, విద్యార్థులు ఆనందోత్సాహాలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ఫ్రెషర్స్ డే వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. జ్యోతి, ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రోడ్లపై విచ్చలవిడిగా గోవులను వదిలేస్తే గోశాలకు తరలిస్తాం కౌన్సిలర్ ఒగ్గు రమేష్

- గోవుల యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి





**జమ్మికుంట జూలై 15 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గోవులను విచ్చలవిడిగా రోడ్లపై వదిలేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ అన్నారునిన్న రాత్రి 28వ వార్డులో ఒక ఆవు రోడ్డుపై ప్రసవ వేదనతో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు సమాచారం అందించారు. వెంటనే కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ఘటనాస్థలికి చేరుకుని మున్సిపాలిటీ సిబ్బందిని పశు వైద్య అధికారిని (వెటర్నరీ డాక్టర్) అక్కడికి రప్పించి ఆవుకు సురక్షితంగా ప్రసవం జరిగేలా చర్యలు చేపట్టారుఈ సందర్భంగా కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ, గోవుల యజమానులు తమ పశువులను బాధ్యతగా సంరక్షించాలని, రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయవద్దని సూచించారు. లేనిపక్షంలో సంబంధిత గోవులను గోశాలకు తరలించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రతతో పాటు పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాకాబంది పై వాహనదారులకు అవగాహన.



**తవణంపల్లి జూలై 15 ప్రజావాణి :** తవణంపల్లి మండలంలోని అరగొండ నందు ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు హెల్మెట్ ధరించకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠినమైన చర్యలు చేపట్టారు. తనిఖీల్లో నిబంధనలను ఉల్లంఘించిన 11మంది వాహనదారులకు మొత్తం రూ. 2300 విలువైన చలానా విధించినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలు, హెల్మెట్, కీలకపాత్ర పోషిస్తుందని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను వెంట ఉంచుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై భవిష్యత్తులో కూడా ప్రత్యేకత కొనసాగుతాయని ఎస్ఐ హెచ్చరించారు.

## గరుడ పురాణాన్ని ఇంట్లో ఉంచుకోవచ్చా? మరణానంతరం మాత్రమే చదవాలా? నిజమెంత?

- ఐవో డబ్ల్యూ అధికారుల తీరు వలన అస్తవ్యస్తం...?
- పరిధి మాత్రం విజయవాడ నుండి మధిర వరకు...!
- కోట్లాది రూపాయల నిధులు మంజూరు కానీ... మధిర స్టేషన్లో నీటికి కటకట...?
- క్షేత్రస్థాయిలో పరిశీలించారట.. బాధ్యతలు తీసుకోలేదు అంటున్న జె ఈ
- వివరాలు ప్రెస్ కు వెల్లడించకూడదు అంతా గోప్యం..?
- డివిజనల్ డి..ఈ స్పందించాలి అంటున్న ఐ ఓ డబ్ల్యు ఏ. ఇ
- సంవత్సరం కాలంగా నీటికి ఇబ్బందులు పడుతున్న పట్టించుకోరేందుకు..?
- కాంట్రాక్టర్ అధికారుల తీరుపై మధిర రైల్వే ప్రయాణికుల అసహనం...?

**మన ప్రజావాణి ప్రత్యేక కథనం...3**

# మధిరలో దారి తప్పిన అమృత్ భారత్...?






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**
కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2024 సంవత్సరంలో అమృత్ భారత్ పథకం కింద తెలంగాణలోని మధిర రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం 24. ఐదు కోట్ల నిధులను మంజూరు చేసింది ఈ నిధులతో స్టేషన్లో ప్రయాణికులకు ఆధునిక వసతులు కల్పించాలని సంకల్పంతో మంజూరు చేశారు. ఈ నిధులతో ప్రధానంగా మధిరలో ప్రయాణికుల కోసం వెయిటింగ్ హాల్ మరుగుదొడ్లు పార్కింగ్ ప్రాంతాలను మెరుగుపరచడం ప్లాట్ ఫారం పైకప్పు ( షెల్టర్) ఫ్లోరింగ్ పూర్తి చేసినట్లు సమాచారం. తెలంగాణలో అమృత్ భారత పథకం కింద 40 కి పైగా రైల్వే లైన్లను అప్ గ్రేడ్ చేసేందుకు ప్రణాళికలు తయారుచేసి ఆ మేరకు పూర్తి చేసినట్లు సమాచారం. కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన అమృత్ భారత్ ప్రాజెక్టు కింద మంజూరైన మధిర అభివృద్ధి పనుల్లో ఐఓడబ్ల్యు అధికారుల పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం మూలంగా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నట్లు కొందరు స్థానికులు ప్రయాణికులు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా 2024 సంవత్సరంలో పనులు ప్రారంభించి ఆ ప్రారంభించిన కొన్ని నెలల తర్వాత అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ మంచినీటి పైపులైన్ ధ్వంసం చేయడంతో ప్రయాణికులకు ఉద్యోగులకు సిబ్బందికి నీటి కష్టాలు మొదలైనప్పటికీ డివిజనల్ జోనల్ అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు నిత్యం నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికుల ఫిర్యాదు మేరకు మన ప్రజావాణి తెలుగు దినపత్రిక గత కొన్ని రోజులుగా మధిర రైల్వే స్టేషన్ దుస్థితిపై సమగ్ర వివరాలతో వార్తా కథనాలు అందిస్తున్న సంగతి తెలిసిందే. కాగా గత నెలలో సౌత్ సెంట్రల్ రైల్వే సౌత్ కోస్టల్ జోన్లుగా విభజించడంతో విజయవాడ నుండి మధిర వరకు సౌత్ కోస్టల్ జోన్ లో విలీనం కావడం తో ఐ ఓ డబ్ల్యు అధికారులు డివిజనల్ జోనల్ అధికారులు పెద్దగా పట్టించుకోలేదని ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. కాకా లక్ష రూపాయల మొదలు ఆపై జీతభత్యాలు తీసుకునే అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం నియోజకవర్గంలో సంచలనంగా మారింది. ఈ విషయంపై ఐ ఓ డబ్ల్యు జె ఈ శ్రీనివాస్ రెడ్డిని మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మధిర స్టేషన్లో జరిగే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మరియు మంచినీటి సమస్యపై ప్రశ్నించగా ఇంకా బాధ్యతలు తీసుకోలేదు





పత్రికలో వచ్చిన కథనాలకు స్పందనగా నిన్న క్షేత్రస్థాయిలో మధిరవెళ్లి పరిశీలించాము. మరో 15 రోజుల్లో అంటే రెండు వారాలలో సమస్యను పరిష్కరిస్తామని చెబుతూ మా పరిధిలో మీడియాతో మాట్లాడకూడదని ఏ. ఈ తో మాట్లాడాలని నిబంధనలను ఒప్పుకోమని అంటూ తలబద్దారు. ఇదే విషయంపై ఐవో డబ్ల్యూ ఏ ఈ మాట్లాడుతూ నిబంధనలు మేరకు అది డివిజనల్ డి.. ఈ స్థాయి అధికారులు మాత్రమే మీడియాకు వివరాలు అందించాలని సూచించారు. ఇదే విషయంపై ప్రతినిధి రైల్వే స్టేషన్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం దారి తప్పి కాంట్రాక్టు నిర్లక్ష్యం వలన నీటి సమస్య ఎదు రయింది అంటూ ప్రశ్నించగా డివిజనల్ స్థాయి అధికా రులు మాత్రమే ఆ వివరాలు చెప్పాలి మీరు చెప్పకూడదు అంటూ సమాధానం ఇవ్వటం విశేషం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోని తెలంగాణలో మధిర స్టేషను మౌలిక సదుపాయాలతో ఆధునికరించేందుకు నిర్దేశించిన పథకం అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల దారి తప్పటం తో మధిర పట్టణ ప్రజలు ఉద్యోగులు సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మరికొన్ని సమగ్ర ఆధారాలతో డివిజనల్ స్థాయి అధికారుల వివరణలతో... రేపటి కథనం...3లో వేచి చూడండి...!

## వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల-భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం. జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.



**అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం**
శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మ్రొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

**అన్నమయ్య జననం**
కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

**తిరుమల పయనం**
ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

**శ్రీవారి దివ్య దర్శనం**
బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్ధ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.
**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్ధ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయిం చుకుం టాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

**రాజాశ్రయం**
కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

**వేంకటేశ్వరునితో ఐక్యం**
95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిధుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో

## మహాభారతంలో త్యాగధనుడు సుగంధుడు! ఆదిశేషుని కుమారుడైన ఈ మహానాగుడి గొప్పతనం తెలుసా?



దివ్యమైన సువాసన, అపారమైన ప్రశాంతత కలిగిన ఒక మహోన్నత ఆత్మ!
ఆదిశేషుని మహోన్నత వంశావళిలో తన పేరులోనే దైవత్వాన్ని నింపుకుని, మహాభారతంలో ప్రత్యేకంగా కీర్తించిన ఆదిశేషుని పుత్రుడు 'సుగంధుడు'.

**మహాభారతం వెల్లడించిన అరుదైన నాగ రహస్యం!**
సాధారణంగా పాములు అనగానే మనకు ఒక రకమైన భయం, వాటిలో దాగివుండే విషపూరితమైన స్వభావమే గుర్తొస్తాయి. కానీ, దానికి పూర్తిగా భిన్నంగా, తన పవిత్రమైన గుణాలతో చుట్టుపక్కల వాతావరణాన్నే పవిత్రం చేసిన ఒక మహోన్నత నాగ యువరాజు గురించి మహాభారతం పేర్కొంటుంది. ఆయనే ఈ సుగంధుడు! ఇంతకూ మహాభారతం అంతగా కొనియాడిన ఈ సుగంధుడు ఎవరు? ఆయన పుట్టు పూర్వోత్తరాలేంటో చూద్దాం.

**ఎవరీ సుగంధుడు?**
మహాభారతంలోని 'ఆది పర్వం' కథనాల ప్రకారం, ఆదిశేషుని పుత్రుల్లో అమితమైన తపోశక్తి, సాత్విక గుణం కలిగినవాడిగా సుగంధుడు వర్ణించారు. 'సుగంధుడు' అనే పేరుకు 'మంచి సువాసన గలవాడు' లేదా 'సద్గుణాల పరిమళాన్ని వెదజల్లేవాడు' అని అర్థం. తన తండ్రి ఆదిశేషుని వలెనే, ఆయన అంతరంగంలోని ఆధ్యాత్మిక పవిత్రత, తపోనిష్ఠ ఆయన సమగ్ర వ్యక్తిత్వంలో ఒక దివ్యమైన ప్రకంపనగా ఆరాగా వ్యక్తమయ్యేది. అందుకే సుగంధుడు సార్థక నామధేయుడయ్యాడు.

**సుగంధుని మహోన్నత వ్యక్తిత్వ విశేషాలు**
సుగంధుడు పేరుకు తగ్గట్లే మహోన్నతమైన వ్యక్తిత్వంతో, సుగుణాలతో ప్రకాశిస్తుండేవాడు. ఆయన సుగుణాల్లో మచ్చుకు కొన్ని తెలుసుకుందాం.

**వాతావరణాన్ని పవిత్రం చేసే గుణం**
నాగ వంశంలోని కొన్ని సర్పాలు తమ కోపంతో, విషపూరిత శ్వాసతో అడవులను భయభ్రాంతులకు గురిచేసేవి. కానీ, సుగంధ నాగుడు తపస్సు చేసిన ప్రదేశం మాత్రం ఆయన తపోశక్తి వల్ల ఎలాంటి దుష్టశక్తులు చేరలేక, చూసేవారి మనస్సుకు ప్రశాంతతను ఇచ్చే దివ్యత్వంతో విలసిల్లుతుండేది.

**అహింస, శాంతం**
సుగంధుడు తన తండ్రి ఆదిశేషుని లాగే కోపాన్ని పూర్తిగా జయించిన శాంత స్వరూపుడు ఈయన. ఇతర జీవులకు హాని చేయకపోవడం, బాధించకపోవడం, అహింస అనే ధర్మాన్ని తన జీవితాంతం అత్యంత నిష్ఠతో ఆచరించాడు.

**రుషుల ప్రేమాభిమానాలు పొందినవాడు**
సుగంధ నాగుడు అడవుల్లో యజ్ఞయాగాలు చేసే మునివులకు, భగవదారాధనలో మునిగిపోయే వారికి ఎటువంటి అసుర శక్తుల వల్ల అంతరాయం కలగకుండా, తన తపోశక్తితో రక్షణ కవచంగా నిలిచాడు. అందుకే ఆయన రుషుల ప్రేమాశీస్సులను అమితంగా పొందాడు.

**మహాభారత జనమేజయ సర్పయాగం**
పాండవ వంశానికి చెందిన కురు రాజు జనమేజయుడు తన తండ్రి అయిన 'పరీక్షిత్తు' మరణానికి కారణమైన 'తక్షకుడు' అనే సర్పంపై ప్రతీకారం తీర్చుకోవడానికి భయంకరమైన సర్పయాగాన్ని నిర్వహిస్తాడు. సర్పజాతిని అంతం చేయడం కోసం జరిగిన ఈ 'సర్ప సత్ర' అనే సర్పయాగం మహా క్రతువులో, మంత్ర శక్తుల ప్రభావంతో ఆకర్షితులై ఎన్నో సర్పాలు అగ్నికి ఆహుతి అవుతాయి. అలా అగ్ని ఆహుతి అయిన ఉత్తమ నాగ ప్రముఖుల జాబితాలో సుగంధుని పేరు కూడా మహాభారతంలో స్పష్టంగా పేర్కొని ఉంది. చివరకు ఆస్తిక మహర్షి, జనమేజయుడిని శాంతింపజేయడంతో ఈ యాగం ఆగిపోయి, తక్షకుడు ప్రాణాలతో బయటపడతాడు.

**ఆత్మత్యాగంతో నాగవంశ రక్షణకు బాటలు వేసిన సుగంధుడు**
కలలో కూడా ఎవరికీ ఎన్నడూ ఎలాంటి కీడు తలపెట్టని ఇలాంటి పవిత్ర ఆత్మలు ఈ యాగంలో తమను తాము అర్పించుకున్నప్పటికీ, వీరి శాంతం, ధర్మమే తర్వాతి కాలంలో ఆస్తీక ముని ద్వారా మిగిలిన నాగ వంశాన్ని రక్షించడానికి పునాదిగా నిలిచాయి. అందుకే మహా భారతం సుగంధుని ఇంతలా కొనియాడింది.

**సుగంధుని జీవితం నేర్పే సత్యం**
మన చుట్టూ ఉన్న వాతావరణం ఎలా ఉన్నప్పటికీ, మన సద్గుణాలతో ఆ ప్రదేశాన్ని సుగంధ భరితంగా అంటే ఆహ్లాదకరంగా మార్చవచ్చు అనే మహోన్నత జీవిత సత్యాన్ని సుగంధుని జీవితం మనకు ఇచ్చే సందేశం.

**ఓం నమో నారాయణాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.



# సీనియర్ల రాకతో బలంగా టీమిండియా జట్టు

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో చిత్తు చిత్తుగా ఓడిన భారత జట్టు.. తొలి వన్డేలో మాత్రం ఘనవిజయాన్ని అందుకుంది. సీనియర్లు రావడంతో జట్టు బలంగా తయారైంది. మొదట బౌలర్లు ప్రతాపం చూపిస్తే.. ఆ తర్వాత బ్యాటర్లు రెచ్చిపోయారు. ఫలితంగా భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు విఫలం అయ్యారు. కోహ్లీ కేవలం 5 పరుగులు చేసి అవుటైతే.. రోహిత్ శర్మ 11 పరుగులు మాత్రమే చేశాడు. అయితే గిల్ (80 రిటైర్డ్ హర్ట్) జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ గెలవడానికి ముఖ్య కారణం బౌలర్లు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ ఆరంభంలో మంచి ప్రదర్శన చేసింది. ముఖ్యంగా బెన్ డకెట్ (43) అద్భుతంగా ఆడాడు. తొలి వికెట్‌కు బెతెల్ (14)తో కలిసి 61 పరుగులు జోడించారు. ఈ దశలో ఇంగ్లండ్ 300కు పైగా పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. కొత్త బౌలర్ గుర్నార్ బ్రార్ టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. బంతిని అందుకున్న అతడు 3 బంతుల వ్యవధిలో 2 వికెట్లు తీశాడు. 13వ ఓవర్ వేసిన బ్రార్.. మొదట జాకబ్ బెతెల్‌ను అవుట్ చేశాడు. అనంతరం డేంజరస్ ప్లేయర్ బెన్ డకెట్‌ను అవుట్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 2 పరుగుల తేడాతో రెండు వికెట్లను కోల్పోయింది. ఇక ఇక్కడి నుంచి భారత జట్టు పుంజుకుంది. ఆ వెంటనే మరో డేంజరస్ ప్లేయర్ హ్యారీ బ్రూక్‌ను బుమ్రా అవుట్ చేశాడు. అంతే ఇంగ్లండ్ వెంటవెంటనే 3 వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కూడా ఇంగ్లండ్ క్రమం తప్పకుండా వికట్లను కోల్పోయింది. ఒక దశలో 61 పరుగులకు వికెట్ లేకుండా ఉన్న ఇంగ్లండ్.. 46 పరుగుల తేడాతో 6 వికెట్లను కోల్పోయింది. గుర్నూర్ బ్రార్ 9 ఓవర్లలో 2 వికెట్లు తీశాడు. అయితే మ్యాచ్ మధ్యలో కాస్త అతి కూడా చేశాడు. బెన్ డకెట్ నేరుగా కొట్టిన షాట్‌ను అడ్డుకున్న బ్రార్.. బంతిని డకెట్ వైపు విసిరాడు. ఆ తర్వాత బంతిని డకెట్ సిక్సర్ బాదాడు. సోషల్ మీడియాలో.. ఇలాంటి అతి పనులు చేయకు బ్రార్.. నీలో గొప్ప ట్యాలెంట్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# కోహ్లితో కలిసి వరల్డ్‌కప్ 2027 ప్లాన్..

## కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు

భారత వన్డే జట్టు భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలతో తెరదించారు. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టు ప్రణాళికలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, అందులో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కోహ్లీ భవిష్యత్తుపై జరుగుతున్న చర్చలకు కొత్త కోణం లభించింది. ఇంగ్లండ్‌తో తొలి వన్డేకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో గిల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవలి కాలంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వన్డే కెరీర్‌పై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరిద్దరూ 2027లో జరిగే ఐసీసీ వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగుతారా లేదా అన్న ప్రశ్నలు తరచూ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గిల్ స్పందిస్తూ, తాను రెండు రోజుల క్రితమే విరాట్ కోహ్లీతో కలిసి 2027 ప్రపంచకప్‌కు సంబంధించిన ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. “మేము జట్టు కాంబినేషన్ గురించి మాట్లాడుకున్నాం. ప్రపంచకప్ జట్టులో ఎవరెవరు ఉండొచ్చు, ప్రస్తుతం జట్టులో లేకపోయినా భవిష్యత్తులో కీలక పాత్ర పోషించే ఆటగాళ్లు ఎవరు, ఏ ఆటగాడిని ఏ స్థానంలో ఆడించడం జట్టుకు ఉపయోగపడుతుంది వంటి అనేక అంశాలపై చర్చించాం” అని గిల్ తెలిపారు. ఈ వ్యాఖ్యలు చూస్తే కోహ్లీని కేవలం సీనియర్ ఆటగాడిగానే కాకుండా, జట్టు వ్యూహాల రూపకల్పనలో భాగస్వామిగా కూడా భారత జట్టు యాజమాన్యం పరిగణిస్తున్నట్లు స్పష్టమవుతోంది. కొద్ది రోజుల క్రితం విరాట్ కోహ్లీ మాట్లాడుతూ, తాను తన స్థానాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఉన్న జట్టులో కొనసాగాలని అనుకోవడం లేదని వ్యాఖ్యానించారు. అలాంటి సమయంలో గిల్ చేసిన తాజా వ్యాఖ్యలు కోహ్లీపై జట్టు యాజమాన్యానికి ఉన్న విశ్వాసాన్ని




మరోసారి తెలియజేశాయి. తన నాయకత్వంలో కూడా కోహ్లీ కీలక పాత్ర పోషిస్తారని గిల్ స్పష్టం చేసినట్లుగా ఈ వ్యాఖ్యలను విశ్లేషకులు భావిస్తున్నారు. కెప్టెన్ పదవి నుంచి తప్పుకున్న తర్వాత టెస్టులు, టీ20ల్లో కోహ్లీ ప్రత్యక్షంగా నాయకత్వ వ్యవహారాల్లో పెద్దగా పాల్గొనలేదు. అయితే ఇప్పుడు 2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో ఆయనతో కలిసి వ్యూహాలపై చర్చించడం కొత్త పరిణామంగా భావిస్తున్నారు. ఇది జట్టు నిర్మాణంలో కోహ్లీ అనుభవానికి ఇప్పటికీ ఎంత ప్రాధాన్యం ఉందో తెలియజేస్తోందని క్రికెట్ నిపుణులు అంటున్నారు. వన్డే క్రికెట్‌లో కెప్టెన్‌గా కూడా కోహ్లీ అద్భుతమైన రికార్డు సొంతం చేసుకున్నారు. ఆయన భారత జట్టుకు మొత్తం 95 వన్డేల్లో కెప్టెన్‌గా వ్యవహరించి 65 విజయాలు అందించారు. 68.42 శాతం విజయశాతంతో ఒకటి కంటే ఎక్కువ వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత కెప్టెన్లలో అత్యుత్తమ విజయశాతాన్ని నమోదు చేశారు. ఈ గణాంకాలు కూడా ఆయన నాయకత్వ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వయస్సు గురించి వస్తున్న ప్రశ్నలపైనా గిల్ స్పందించారు. గత పదేళ్లుగా భారత బ్యాటింగ్‌కు ఈ ఇద్దరూ వెన్నెముకగా నిలిచారని కొనియాడారు. వివిధ దేశాల్లో, భిన్నమైన పరిస్థితుల్లో ఎన్నో మ్యాచ్‌లు గెలిపించిన అనుభవం వారికి ఉందని చెప్పారు. వారి అనుభవం, నైపుణ్యం జట్టుకు ఇప్పటికీ ఎంతో విలువైనవని స్పష్టం చేశారు. భారత వన్డే జట్టు భవిష్యత్తు నిర్మాణంలో యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పిస్తూనే, అనుభవజ్ఞులైన కోహ్లీ, రోహిత్‌ల మార్గదర్శకత్వాన్ని కూడా వినియోగించుకోవాలనే ఆలోచనలో జట్టు యాజమాన్యం ఉన్నట్లు గిల్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. 2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా భారత జట్టు ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తుండగా, కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఆ ప్రణాళికల్లో కీలక భాగస్వాములుగానే కొనసాగుతున్నారని గిల్ వ్యాఖ్యలు స్పష్టం చేశాయి.

# ఫైనల్‌కు దూసుకెళ్లిన స్పెయిన్

టెక్సాస్‌లోని అర్లింగ్టన్‌లో మంగళవారం జరిగిన ఈ కీలక పోరులో స్పెయిన్ తన వ్యూహాత్మక ఆటతీరుతో ఫ్రాన్స్ ఫార్వర్డ్ ఆటగాళ్లను పూర్తిగా కట్టడి చేసింది. ఈ విజయంతో మూడోసారి ప్రపంచకప్ గెలవాలనే ఫ్రాన్స్ కలలను స్పెయిన్ చెదరగొట్టింది. ఈ టోర్నమెంట్‌లో వరుస విజయాలతో ఫ్రాన్స్ హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగినప్పటికీ, స్పెయిన్ ఆటగాళ్ల జోరు ముందు నిలవలేకపోయింది. మ్యాచ్ మొదటి సగభాగంలో ఫ్రాన్స్ డిఫెండర్ లూకాస్ డిగ్నే, స్పెయిన్ వింగర్ లామిన్ యమల్‌ను ఫౌల్ చేయడంతో రిఫరీ స్పెయిన్‌కు పెనాల్టీ ఇచ్చారు. దీనిని మైకెల్ ఓయర్జబల్ గోల్‌గా మలిచి స్పెయిన్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఈ టోర్నమెంట్‌లో ఫ్రాన్స్ జట్టు ప్రత్యర్థికి ఆధిక్యం ఇవ్వడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొద్దిసేపటికే ఫ్రాన్స్ కీలక డిఫెండర్ విలియం సలిబా వెన్నునొప్పి కారణంగా మైదానాన్ని వీడడం ఆ జట్టుకు పెద్ద దెబ్బగా మారింది. ద్వితీయార్థంలో ఫ్రాన్స్ కోచ్ డిడియర్ డెషాంప్స్ తమ అటాకింగ్‌ను బలోపేతం చేసేందుకు మార్పులు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. మ్యాచ్ 58వ నిమిషంలో స్పెయిన్ డిఫెండర్ పెడ్రో పోరో, డాని ఓల్మో అందించిన పాస్‌ను అద్భుతమైన గోల్‌గా మలిచి జట్టు ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. కిలియన్ ఎంబాపె, ఉస్మాన్ డెంబెలే వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికీ ఫ్రాన్స్ ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. ఈ టోర్నమెంట్‌లో స్పెయిన్ డిఫెన్స్ అత్యంత బలంగా ఉంది, వారు మొత్తం టోర్నీలో కేవలం ఒకే ఒక్క గోల్ సమర్పించుకున్నారు. ఇప్పుడు స్పెయిన్ జట్టు ఆదివారం జరగబోయే ఫైనల్‌లో ఇంగ్లాండ్ లేదా అర్జెంటీనాతో తలపడనుంది. మరోవైపు, గత రెండు ప్రపంచకప్‌లలో ఫైనల్‌కు చేరిన ఫ్రాన్స్ జట్టుకు ఈ ఓటమి పెద్ద షాక్ ఇచ్చింది. ఈ టోర్నమెంట్ తర్వాత ఫ్రాన్స్ కోచ్‌గా 14 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని ముగించి తప్పుకోనున్న డిడియర్ డెషాంప్స్‌కు నిరాశే మిగిలింది. ఓడిపోయిన ఫ్రాన్స్ జట్టు శనివారం జరిగే మూడో స్థానం కోసం ప్లే-ఆఫ్ మ్యాచ్ ఆడనుంది. ఈ విజయంపై స్పెయిన్ గోల్ స్కోరర్ పెడ్రో పోరో స్పందిస్తూ, ఇది ఒక “కల నిజమవ్వడం” లాంటిదని, జట్టు సమిష్టికృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశాడు.





# 2027 వన్డే ప్రపంచకప్‌లో సరికొత్త ఫార్మాట్

## • కీలక మార్పులు చేసిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పురుషుల టోర్నమెంట్ల విధానాలలో కీలక మార్పులు తీసుకొచ్చింది. టోర్నీల్లో పోటీ స్థాయిని పెంచడం, ప్రతి మ్యాచ్‌కు మరింత ప్రాధాన్యం కల్పించడం, అభిమానులకు మరింత ఆసక్తికర అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా కొత్త విధానాలను ప్రవేశపెట్టింది. చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ కమిటీ సిఫార్సుల మేరకు ఎడిన్‌బర్గ్‌లో జరిగిన ఐసీసీ బోర్డు వార్షిక సమావేశాలలో ఈ నిర్ణయాలు తీసుకుంది. 2027 వన్డే ప్రపంచకప్‌లో మొత్తం 14 జట్లు బరిలోకి దిగనున్నాయి. 2019, 2023 ప్రపంచకప్‌ల్లో 10 జట్లు మాత్రమే పాల్గొనగా, 2015 తర్వాత మళ్లీ 14 జట్లతో టోర్నీ నిర్వహించనున్నారు. అయితే నాకౌట్ రౌండ్లకు ముందు ఇది మూడు దశల్లో మ్యాచులు నిర్వహిస్తారు. ఈ ఫార్మాట్ ప్రకారం తొలుత అర్హత సాధించిన జట్లలో అత్యల్ప ర్యాంకింగ్ కలిగిన మూడు జట్లు (12, 13, 14వ స్థానాల్లో ఉన్నవి) మొదట 'సూపర్ సిరీస్' (రౌండ్-రాబిన్)లో పాల్గొంటాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన జట్టు తదుపరి దశలో మిగిలిన 11 జట్లతో కలుస్తుంది. అప్పటి నుంచి



అసలైన టోర్నీ ప్రారంభం అవుతుంది. రెండో దశలో ఆరు జట్ల చొప్పున రెండు గ్రూపులు ఉంటాయి. ప్రతి గ్రూప్ రౌండ్-రాబిన్ పద్ధతిలో పోటీపడుతుంది. ప్రతి గ్రూప్ నుంచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ 7 దశకు చేరుకుంటాయి. ఈ ఆరు జట్లు కాకుండా ఈ రెండు గ్రూప్‌లలో కలిపి అత్యుత్తమ ప్రదర్శన చేసిన మరో జట్టు కూడా సూపర్ 7కు చేరుతుంది. 'సూపర్ 7' దశలో ఏడు జట్ల మధ్య సింగిల్ రౌండ్-రాబిన్ పోటీ జరుగుతుంది. 'సూపర్ 7' దశలో మొదటి 4 స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఇందులో మొదటి స్థానంలో ఉన్న జట్టు నాలుగో స్థానంలో ఉన్న జట్టుతోనూ, రెండో స్థానంలో ఉన్న జట్టు మూడో స్థానంలో ఉన్న జట్టుతోనూ తలపడతాయి. విజేతలు ఫైనల్‌లో పోటీపడతారు. మరిన్ని జట్లకు అతిపెద్ద వేదికపై పోటీపడే అవకాశాలను కల్పిస్తూనే, టోర్నమెంట్ ప్రారంభం నుంచే ప్రతి మ్యాచ్ ప్రాముఖ్యతను పెంచేలా ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్లు ఐసీసీ తెలిపింది.







# ఆదివారం ముగింపు వేడుక.. ఆస్కార్, సినీ సెలబ్రిటీలకు ఆహ్వానం..!

ఫిఫా వరల్డ్ కప్ తుది అంకానికి చేరడంతో ముగింపు వేడుకలపై నిర్వాహకులు దృష్టి సారించారు. 48 జట్లతో మొదలైన ఈ మెగా టోర్నీ జూలై 19 ఆదివారంతో పూర్తి కానున్నందున.. అభిమానులను రంజింపజేసేందుకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. న్యూయార్క్‌లోని న్యూ జెర్సీ స్టేడియంలో జరగనున్న 'క్లోజింగ్ సెరెమొనీ'లో హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్, ఇంటర్నెట్ సెన్సేషన్ 'ఐషోస్పీడీ' సహా పలువురు సినీ సెలబ్రిటీలు పాల్గొననున్నారు.

సాకర్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్న ఫిఫా వరల్డ్‌కప్ విజేత ఎవరో ఆదివారంతో తేలిపోనుంది. ఫ్రాన్స్‌ను చిత్తుచేసిన స్పెయిన్‌ను ఢీకొట్టే జట్టేదో రెండో సెమీఫైనల్‌లో ఖరారు కానుంది. దాంతో, టైటిల్ పోరుకు ముందు ఆనావాయితీ అయిన ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని భావిస్తోంది. న్యూ జెర్సీ స్టేడియంలో మ్యాచ్‌కు 90 నిమిషాల ముందు ఆటగాళ్లతో పాటు అభిమానులను అలరించేందుకు పలువురు సినీ సెలబ్రిటీలను ఆహ్వానించింది.

## 23న నే జననాయగన్ విడుదలకు రెడీ




తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ అభిమానులకు శుభవార్త. ఆయన కీలక పాత్రలో నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' విడుదల తేదీ ఖరారైంది. జులై 23న ఈ మూవీ విడుదల చేయనున్నట్లు ఓ టికెట్ బుకింగ్ యాప్ ప్రకటించింది. 24న విడుదలవుతుందని తొలుత ప్రకటించారు. కానీ ఒకరోజు ముందే వస్తోంది. దీంతో సామాజిక మాధ్యమాల వేదికగా విజయ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ మూవీ సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఈ మధ్యలో కోర్టు కేసులు, విచారణలు, సీబీఎఫ్‌సీపునః పరిశీలన తర్వాత ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డు జారీ చేసింది. దాదాపు 183 నిమిషాల నిడివితో 'జన నాయగన్' ప్రేక్షకుల ముందుకు రానుంది. హెచ్.వినోద్ దర్శకత్వంలో ముస్తాబైన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మించారు. పూజా హెగ్డే కథానాయిక. మమితా బైజు కీలక పాత్ర పోషించింది.

-------

## ప్రభాస్ అంటే ..మాంచి భోజనం గుర్తుకొస్తుంది



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తాజాగా ప్రభాస్ గురించి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్‌తో కలిసి రాధేశ్యామ్ సినిమాలో నటించిన రోజులను గుర్తు చేసుకుంటూ ప్రభాస్ వ్యక్తిత్వం, ఆయన ఆతిథ్యం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఇటీవల పూజా ఓ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ప్రభాస్ పేరు చెప్పగానే నాకు ముందుగా గుర్తొచ్చేది భోజనమే అని ఆయన భోజనాన్ని దొంగిలించాలనిపిస్తుందని అన్నారు. రాధేశ్యామ్ షూటింగ్ సమయంలో ఆయన పంపించే ఫుడ్ డబ్బా కోసం అందరం ఎదురు చూసేవారని.. నాకు కూడా ప్రతిరోజూ ఎంతో రుచికరమైన వంటకాలు పంపించేవారు' అని చెప్పారు.ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'రాధేశ్యామ్ షూటింగ్‌కు సంబంధించిన ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. కానీ వాటిలో నాకు ఎక్కువగా గుర్తుండిపోయింది ప్రభాస్ పంపించే భోజనమే. ఆయన పంపించే డబ్బా ఎప్పుడూ ప్రత్యేకంగా ఉండేది. ఎంతో ప్రేమగా అందరికీ ఆహారం పంపించేవారు. నాకు కూడా చాలా రకాల వంటకాలు తినిపించారు. ఆ ఆతిథ్యాన్ని ఎప్పటికీ మర్చిపోలేను' అని తెలిపారు. ఇదిలాఉంటే.. ప్రభాస్ షూటింగ్ సెట్స్‌లో తన సమచర నటులు, సాంకేతిక నిపుణులకు ఇంటి భోజనం పంపించడం కొత్త విషయం కాదు. ఇప్పటికే సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్, శ్రద్ధా కపూర్, పృథ్వీ రాజ్ సుకుమారన్ వంటి స్టార్లు ఆయన ఆతిథ్యానికి ఫిదా అయ్యారు. ఇప్పుడు పూజా హెగ్డే కూడా అదే విషయాన్ని మరోసారి ప్రస్తావించడంతో ప్రభాస్ అభిమానులు రాజు ఎక్కడ ఉన్నా రాజేరా అంటూ ఈ వ్యాఖ్యలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.





## అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన రాకపోయినా, తాజాగా బసిల్ జోసెఫ్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. బసిల్ జోసెఫ్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఐకాన్ అని రాసి ఉన్న క్యాప్ ఫొటోను షేర్ చేశారు. ఈ ఒక్క పోస్టే ప్రస్తుతం టాలీవుడ్, మాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'ఐకాన్' అనేది అల్లు అర్జున్‌కు అభిమానులు పెట్టిన బిరుదు కావడంతో, ఈ పోస్ట్ ఆయనతో చేయబోయే సినిమాపై పరోక్షంగా ఇచ్చిన హింట్ అని నెటిజన్లు భావిస్తున్నారు. అల్లు అర్జున్, బసిల్ జోసెఫ్ కలిసి సినిమా చేయనున్నారనే ప్రచారం చాలా రోజులుగా సాగుతోంది. ఇటీవల అల్లు శిరీష్ వివాహ వేడుకలో బసిల్ జోసెఫ్ పాల్గొనడం కూడా ఈ ఊహాగానాలకు మరింత బలం ఇచ్చింది. ఇద్దరి మధ్య కథా చర్చలు ఇప్పటికే జరిగినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ప్రాజెక్టును ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 'మిన్నల్ మురళి'తో సూపర్ హీరో జానర్‌లో తన సత్తా చాటిన బసిల్ జోసెఫ్, 'శక్తిమాన్' కథను అల్లు అర్జున్‌తో తెరకెక్కించ బోతున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ వార్తలను దర్శకుడు ఇప్పటికే ఖండించారు. బన్నీతో చేయబోయేది పూర్తిగా కొత్త కథేనని స్పష్టం చేశారు. కథ వివరాలను మాత్రం గోప్యంగా ఉంచుతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అల్లు కుటుంబానికి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ నిర్మించే అవకాశాలు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వచ్చే వరకు దీనిపై పూర్తి స్పష్టత రానప్పటికీ, ప్రాజెక్ట్ దాదాపు ఖరారైనట్లే ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం అల్లు అర్జున్ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయ్యాక దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో మరో భారీ ప్రాజెక్ట్ చేయనున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాతే బసిల్ జోసెఫ్ దర్శకత్వంలో సినిమా ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమాచారం ప్రకారం, అట్లీ సినిమా బన్నీ కెరీర్‌లో 22వ చిత్రం కాగా, లోకేష్ మూవీ 23వ చిత్రంగా రానుంది. బసిల్ జోసెఫ్ ప్రాజెక్ట్‌ను అల్లు అర్జున్ తన 25వ చిత్రంగా ఎ÷-లాన్ చేస్తున్నట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.



## వారణాసి కోసం 14 నెలలుగా పనిచేస్తున్నా

### రాజమౌళి టేకింగ్ డిఫరెంట్ అంటూ ప్రియాంక కామెంట్

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో సందడి చేయనున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్‌లో ఆమె ఈ సినిమా గురించి మాట్లాడారు. నేను 14 నెలలుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నాను. సినిమాను తెరకెక్కించడానికి రాజమౌళి చాలా సమయం తీసుకుంటారనే సంగతి మనందరికీ తెలిసిందే. ప్రతి సన్నివేశాన్ని క్షుణంగా పరిశీలిస్తారు. ఈ సినిమాలో నేను అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చాలా చేశాను. ప్రస్తుతానికి నేనింతకంటే ఎక్కువ చెప్పలేనని తెలిపారు. ఇటీవల కూడా వారణాసి గురించి ప్రియాంక మాట్లాడారు. తాను ఇప్పటివరకు చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నమైనదని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని కీలక సన్నివేశాల షూటింగ్ పూర్తి చేసినట్లు రాజమౌళి తెలిపారు. అక్టోబరు నాటికి మొత్తం షూటింగ్ పూర్తవుతుందని వెల్లడించారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టి, వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నుంచి ప్రమోషన్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఏప్రిల్ 7న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది



## చరణ్ కోసం సుకుమార్ మాస్టర్ ప్లాన్..





మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, ప్రముఖ దర్శకుడు సుకుమార్ కలయికలో రాబోతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఆర్‌సీ17'పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ప్రతి చిన్న విషయం కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ సంచలన వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఓ అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది.సుకుమార్ సినిమాల్లో కేవలం హీరో, హీరోయిన్లు మాత్రమే కాకుండా కథాగమనాన్ని మలుపు తిప్పే సహాయ పాత్రలు కూడా చాలా బలంగా, గుర్తుండిపోయేలా ఉంటాయి. ఈ నేపథ్యంలోనే 'ఆర్‌సీ17' కోసం నయనతారకు ఒక పవర్‌ఫుల్ పాత్రను ఆయన డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె హీరోయిన్‌గా కాకుండా, కథకు వెన్నెముకగా నిలిచే పాత్రను పోషించనున్నారని సమాచారం. దక్షిణాదిలో అగ్రతారగా వెలుగొందుతున్న నయన్ ఎంట్రీతో ఈ సినిమాకు పాన్-ఇండియా స్థాయిలో మరింత బలం చేకూరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవలే మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రామ్ చరణ్ సినిమాలో కూడా ఆమె నటిస్తే, సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకడం ఖాయం. అయితే, ఈ వార్తలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవలే సుకుమార్ ఈ సినిమా ఫైనల్ నెరేషన్‌ను రామ్ చరణ్‌కు వినిపించగా, ఆయన కథ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దేందుకు సుకుమార్ తన రచయితల బృందంతో కలిసి ప్రస్తుతం అమెరికాలో ఉన్నట్లు తెలుస్తోంది. కథలోని భావోద్వేగాలు, పాత్రల మధ్య సంబంధాలను మరింత బలంగా తీర్చిదిద్దే పనిలో ఆయన నిమగ్నమైనట్లు సమాచారం. అంతా అనుకున్న ప్లాన్ ప్రకారం జరిగితే, ఈ ఏడాది అక్టోబర్‌లో పూజా కార్యక్రమాలతో సినిమాను లాంఛనంగా ప్రారంభించాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవలే 'పెద్ది' చిత్రంతో మరో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్న రామ్ చరణ్, ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. మొత్తం మీద 'రంగస్థలం' కాంబినేషన్ రిపీట్ అవుతుండటం, దానికి నయనతార లాంటి స్టార్ యాక్టర్ తోడవుతున్నారనే వార్తలు మెగా అభిమానుల్లో, సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ క్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక వివరాల కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు.


Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com